జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :312 పేజీలు 8 వెల : 5 బుధవారం 16 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




# దేశానికి గేమ్ ఛేంజర్‌గా పివి ఆర్థిక సంస్కరణలు

**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పివి తీసుకుని వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజార్‌గా ఆర్థికరంగానికి ఊతంగా నిలిచాయని అన్నారు. దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది పివియేనని అన్నారు. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ దూరదృష్టితో ఆర్థిక విధానాలను అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం వచ్చిందని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు. ఢిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆరో ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు.



# భిన్నత్వంలో ఏకత్వమే మన విధానం

## జాతీయ సమగ్రత, భాషా సామరస్యం ముఖ్యం

## పవన్ హిందీ భాషా వ్యాఖ్యలపై జనసేన వివరణ

అమరావతి: భిన్నత్వంలో ఏకత్వం, జాతీయ సమగ్రత, భాషా సామరస్యంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచన విధానమని జనసేన స్పష్టం చేసింది..హైదరాబాద్‌లో నిర్వహించిన రాజ్యభాష విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.. అయితే, దీనిపై జనసేన పార్టీ స్పందించింది.. మాతృభాషకు ప్రథమ ప్రాధాన్యత.. సమాజంలో మన గుర్తింపుకు మూలం మాతృభాషే అని స్పష్టం చేసింది జనసేన. బాల్యంలో విద్యాభ్యాసానికి, మన సంస్కృతులను కాపాడుకోవడానికి మాతృభాష తప్పనిసరిగా ఉండాలన్నది పవన్ అభిప్రాయమని తెలిపింది. బహుభాషా ప్రావీణ్యం జీవితంలో ఎదిగేందుకు ఒక సాధనం అని పేర్కొన్నారు.. అది జ్ఞానాన్ని అందించడమే కాకుండా, భిన్న సంస్కృతుల ప్రజలతో మమేకం అయ్యేందుకు, అవకాశాలను మెరుగుపరచేందుకు తోడ్పడుతుందని పేర్కొంది. అన్ని భాషలను గౌరవించాలి.. ఏ భాషను బలవంతంగా రుద్దవద్దని పవన్ కల్యాణ్ అన్నారని జనసేన స్పష్టం చేసింది. ప్రతీ భాషకు సముచిత గౌరవం ఇవ్వటం కనీస బాధ్యత. భాషను గౌరవిస్తూ, అది ప్రజలను కలిపే వారధిగా పనిచేస్తుందని పార్టీ స్పష్టం చేసింది. భాషను బలవంతంగా రుద్దితే అది ప్రజలను విడదీస్తుందన్న అభిప్రాయాన్ని వెల్లడించింది. హిందీని బలవంతంగా రుద్దడం లేదు.. కానీ, హిందీ వల్ల ప్రయోజనాలు అనేకం అని తెలిపింది.

హిందీ భాషను ఖచ్చితంగా నేర్చుకోవాలనే విధానానికి పవన్ కల్యాణ్ ఎప్పుడూ వ్యతిరేకమే. అయితే, ఉద్యోగ అవకాశాల కోసం, విభిన్న ప్రాంతాల ప్రజలతో మమేకం అయ్యేందుకు హిందీని నేర్చుకోవడం వల్ల ఫలితాలే తప్ప నష్టం ఏమీ లేదని పార్టీ పేర్కొంది. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ అస్తిత్వం. భాషా వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడం ద్వారా భారతదేశం మరింత సమగ్రాభివృద్ధిని సాధించగలదని, ఫెడరల్ స్ఫూర్తిని కాపాడగలదని పవన్ కల్యాణ్ అభిప్రాయం అని జనసేన తెలిపింది..



2లో..

## కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట

### యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం

### ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా

## దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ




2లో..



# జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్

2లో..

- నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?
- బనకచర్లపై ఏపి ప్రభుత్వం పట్టు
- తెలంగాణ లేఖతో సమస్య జలవివాదాలు

**గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది.**

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న (బుధవారం) సమావేశం కానున్నారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాల సీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. ఢిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తిభవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు రాష్ట్రాల తరపున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు తెలిసింది.

ఉదయం న్యూస్

# అసెంబ్లీ ఆవరణలో ఆషాఢబోనాలు

## బంగారు మైసమ్మకు పూజలు చేసిన స్పీకర్

హైదరాబాద్ శాసనసభ ఆవరణలోని బంగారు మైసమ్మ దేవాలయంలో ఆషాఢ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఆషాఢ మాసం బోనాలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి

**హైదరాబాద్:** నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండలో ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది తన చిరకాల కోరిక అన్నారు.ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధి పై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష నిర్వహించారు. నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని,వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి పేర్కొన్నారు.

డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ-,కాలేజీ,స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ,రిజిస్ట్రార్ ,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని,ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్ననుందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తు న్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ- కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.డిగ్రీ,జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలు..హై స్కూల్స్ బలోపేతంపై

చర్చించి,అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా,సాంకేతిక,ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన,మహాత్మగాంధీ యూనివర్సిటీ- వీసీ అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

హైదరాబాద్: హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు- చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళు న్న ఆయనను అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతడి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆపై అక్కడి నుంచి దుండుగలు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు నాయక్ కుటుంబంతో చైతన్యపూరిలో నివాసం ఉంటున్నారు. మృతుడు గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీపీఐ నేత చందు నాయక్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యను స్థానిక నేతలు ఖండించారు.

## కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట

న్యూఢిల్లీ: యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట దక్కింది. యెమెన్ ప్రభుత్వం చివరిక్షణంలో ఉరిశిక్ష అమలును వాయిదా వేసింది. ప్రస్తుతం యెమెన్ ప్రభుత్వంతో కేంద్రం చర్చలు కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆమెను రక్షించేందుకు ప్రయత్నిస్తుంది. ఎట్టకేలకు ఆ ప్రయత్నాలు ఫలించడంతో బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడింది. ఆమె మరణశిక్ష అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. గతంలో నిర్ణయించిన ప్రకారం.. జులై 16న ఈ శిక్ష అమలుచేయాల్సి ఉండగా.. చివరి క్షణంలో స్థానిక అధికారులు దీన్ని నిలిపివేసినట్లు- సమాచారం. ఈ కేసు మొదలైనప్పటి నుంచి నిమిష ప్రియకు అన్నివిధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది. నిమిష కుటుంబం.. బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేలా ప్రయత్నాలు చేశాం. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం సంప్రదింపులు జరిపాం. అవి ఫలించి మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరిపిన సంగతి తెలిసిందే. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లు సమాచారం. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8.6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది.ఉరికి కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్న క్రమంలో మోడీ సర్కార్ చేసిన ప్రయత్నాలు ఫలించి ఉరితీతు తాత్కాలికగా వాయిదా వేశారు. నిమిష కుటుంబం మాత్రం నిమిషను రక్షించుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఉన్న ఒకదారి అగమ్యగోచరంగా మారింది. హతుడి కుటుంబం అడిగినంత డబ్బు ఇవ్వగలిగితే.. చివరి నిమిషంలోనైనా నిమిషకు ఉరి తప్పే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితమే నిమిష ప్రియ కుటుంబం బ్లడ్ మనీ కింద 10 లక్షల డాలర్లు సిద్ధం చేసుకుంది. అయితే, నిమిష కుటుంబానికి, హతుడి కుటుంబానికి మధ్యవర్తిత్వం వహించిన లాయర్ దెబ్బ కొట్టాడు.

పెద్ద మొత్తంలో ఫీజు డిమాండ్ చేశాడు. తన ఫీజు చెల్లించే వరకు బ్లడ్ మనీ చర్చలు జరపనని తేల్చి చెప్పాడు. దీంతో ఎప్పుడో పూర్తి కావాల్సిన బ్లడ్ మనీ వాయిదా పడింది. ప్రస్తుతం నిమిష ప్రియ కుటుంబం తరపున శామ్యుయెల్ జెరోమ్, షేక్ హబీబ్ హుమర్‌లు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు సమాచారం.

# నదుల అనుసంధానానికి ఆద్యులు కెఎల్ రావు

**ఆయన మార్గాన్ని అనుసరిస్తున్న చంద్రబాబు**

**కెఎల్ రావు జయంతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల**



విజయవాడ: ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారని.. అయితే 50 ఏళ్ల క్రితమే నదుల అనుసందానికి నాంది పలికింది కేఎల్ రావు అని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తు చేసుకున్నారు.కేఎల్ రావు స్ఫూర్తిని ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని తెలిపారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, హిరాకుడ్ సహా దేశంలో అత్యంత భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి కేఎల్ రావు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ప్రఖ్యాత ఇంజినీర్ కేఎల్ రావు తెలుగువారు కావడం గర్వకారణమని కొనియాడారు. ప్రఖ్యాత ఇంజినీర్ డాక్టర్ కేఎల్ రావు 124వ జయంతి సందర్భంగా కేఎల్ రావు చిత్రపటానికి మంత్రి నిమ్మల నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కరవుతో వచ్చే దుర్భిక్ష పరిస్థితులు పారద్రోలాలంటే నదుల అనుసందానమే మార్గమని స్పష్టం చేశారు. ఏటా 3 వేల టీఎంసీల వరద నీరు సముద్రంలోకి పోకుండా పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు నిర్మిస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు విధ్వంసానికి గురైందని మండిపడ్డారు. ప్రశ్నార్థకమైన పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందని అన్నారు. 2027 డిసెంబర్ కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్ తిచేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. పట్టిసీమ కాదు.. వట్టిసీమ అని గతంలో శాసనసభలో జగన్ అవహేళన చేశారని.. చంద్రబాబు కృషి పట్టు- దలతో పట్టిసీమ పూర్తి చేయడంతో కృష్ణాడెల్టా సస్యశ్యామలం అవుతోందని వెల్లడించారు. ఈ ఏడాది కృష్ణా డెల్టాలో వర్షాలు ఆశించినంతగా కురవలేదన్నారు. ఎగువ ప్రాజెక్టులు నిండకపోయినా పట్టిసీమ నీరుతో కృష్ణా డెల్టా కళకళలాడుతోందని చెప్పుకొచ్చారు. విజయవాడలో నీలం రంగులో ప్రవహించే కృష్ణమ్మ ..

గోదారమ్మ కలవడంతో ఎరుపురంగు పులుముకుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ సాగునీటి ప్రాజెక్టులపై తీవ్ర నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పెట్టలేదని

ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస నిర్వహణ లేకపోవడంతోనే గతంలో పులిచింతల గేట్లు- కొట్టు-కుపోయాయని వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను నిర్వహణ, మరమ్మతులకు నిధులిచ్చామన్నారు. ప్రజలిచ్చిన అధికారంతో ఒళ్లు దగ్గర పెట్టు-కుని పనిచేస్తున్నామన్నారు. ఈ ఏడాదిలో ఉత్తరాంధ్రకు పోలవరం ద్వారా నీరు తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. హంద్రీనీవా ప్రవాహం 2100 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కుల ప్రవాహం పెంచేలా ఏడాదిలోనే కాలువలు వెడల్పు చేశామన్నారు. స్ఫూర్తి నిచ్చేలా పనిచేయడమే కెఎల్ రావుకు ఇచ్చే ఘనమైన నివాళి అని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో అన్ని పార్టీల సూచనలు తీసుకుంటున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. బీహార్‌లో ఈసీ సంస్కరణలను టీడీపీ బృందం స్వాగతించింది. గంట సేపు కేంద్ర ఎన్నికల కమిషనర్‌లతో టీడీపీ నేతలు చర్చించారు. ఆగస్టు - జనవరి మధ్య ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ జరుగనుందని సీఈసీ తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలని పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. అపోహలకు చోటులేకుండా సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు జాబితా సవరణ చేయాలని శ్రీకృష్ణదేవరాయలు కోరారు.

కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో దేశ వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించనున్న నేపథ్యంలో సీఈసీకి తెలుగుదేశం పార్టీ 7 సూచనలు చేసింది. దిల్లీలో సీఈసీని కలిసిన తెదేపా నేతల బృందం ఈమేరకు పార్టీ తరఫున వినతిపత్రం అందించింది. ఎస్ఐఆర్‌ను ఏపీలో అమలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధ్రువపత్రాల విషయంతో పాటు- ఓట్ల తొలగింపుపై ప్రజల్లో నెలకొన్న అపోహలపై సందేహాలను లేవనెత్తింది. ఎస్ఐఆర్ వల్ల ఎలాంటి నష్టం వాటిల్లదని, ఎవరి ఓట్లు- తొలగించబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెదేపా నేతలు తెలిపారు. తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, లావు శ్రీకృష్ణదేవరాయలు, కూన రవికుమార్ తదితరులు సీఈసీని కలిసిన వారిలో ఉన్నారు. ఓటర్ల జాబితా ధ్రువీకరణను బలోపేతం చేయాలని,కాగ్ ఆధ్వర్యంలో ఏడాదికోసారి థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించాలి. ఓటర్ల జాబితా రూపొందించడంలో ఏఐ సాయం తీసుకోవాలని టిడిపి సూచించింది.ఆధార్ సహాయంతో నకిలీ ఎపిక్ నంబర్లను గుర్తించాలని,. ఇంక్ ఆధారిత ధ్రువీకరణ స్థానంలో బయోమెట్రిక్ వెరిఫికేషన్ పక్రియను అమలు చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను భాగస్వాములను చేయాలి. డ్రాఫ్ట్ రోల్స్‌ను ముందస్తుగా బీఎల్ఏలతో పంచుకోవడాన్ని తప్పనిసరి చేయాలని కోరింది. ఓటర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించి జిల్లాల వారీ డేటాను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచాలి.. దీనివల్ల పారదర్శకతతో పాటు- ప్రజలు సులభంగా చెక్ చేసుకోవచ్చని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్నికల సిబ్బందిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం,

జరిమానాలు విధించడం చేయాలి. స్థానిక పరిస్థితుల ప్రభావం ఎన్నికలపై పడకుండా బీఎల్‌వోలు, ఈఆర్వోలను తరచూ మారుస్తుండాలని అన్నారు. వలసదారులు, గిరిజన తెగలకు చెందిన వారు, నిరాశ్రయులైన వారి పేర్లను తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలి. దీనికోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని టిడిపి తెలిపింది. ఓటర్ల జాబితాపై సంప్రదింపులు, పర్యవేక్షణకు ప్రతి నెలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లా, నియోజకవర్గ ఎన్నికల అధికారులు సమావేశాలు నిర్వహించాలనికూడా నేతలు సూచించారు.

# చేపల వేటలో శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ:** బాదంపూడిలో గల దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో చేపల వేటలో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పొందే అభ్యర్థులు తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ విద్యార్హతలు అనుభవము మొదలగు వివరాలు తెలుపుతూ ధరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలి. దీనిని మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా వారికి చేరే విధంగా పంపవలసిందిగా జిల్లా మత్స్య శాఖ అధికారి బి. నరసయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ?శిక్షణ పొందుటకు ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని, మత్స్యకారులు, యువకులు, జాలరులు, సహకార సంఘముల సభ్యులు చేపల పెంపకం నందు ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు అర్హులు. ఉపకార వేతనము లేకుండా 20 సీట్లు కలవు, ఇంటర్వ్యూలు 29 న ఉదయం 11.00 గంటలకు మత్స్య శాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో నిర్వహించబడును. ఇంటర్వ్యూలో ఎంపికైన వారి పేర్లు అదే రోజు సాయంత్రం 4.00 గంటల తర్వాత కార్యాలయము నోటీసు బోర్డులో ఉంచుతారు. మూడు మాసముల శిక్షణా కాలము ఆగస్ట్ 1నుండి అక్టోబర్ 31 వరకు ఉంటుంది. శిక్షణా కాలములో మత్స్య క్షేత్రములు మరియు రిజర్వాయర్లల్లో చేపలు పెంపకము గురించి బోధన మరియు ప్రాక్టికల్ తో కూడిన కోర్సు భోదించబడును. శిక్షణాంతరము పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు- అందించబడును. 5 వ తరగతి ఆ పైన చదువుకున్న వారికి ప్రాధాన్యత, తెలుగులో చదడం, రాయడం తెలిసిన వారికి కూడా అవకాశము

ఇవ్వబడుతుంది. 18-30 సంవత్సరములు మధ్య వయస్సు గల వారు అర్హులు, వారి అర్హతలు ఎంపిక

కమిటీ- ప్రత్యేక పరిగణనలో వయస్సు పరిమితిని సడలించవచ్చును. సహాయ పరిశీలకులు మత్స్యశాఖ హోదాకు తగ్గకుండా మత్స్యశాఖ అధికార్ల నుండి పొందిన అనుభవం గల సర్టిఫికెట్లు- దరఖాస్తుతో జతపరిచి పంపవలయును. అభ్యర్థి బయోడేటాలు స్వదస్తూరి లేదా -టైప్ చేసిన దరఖాస్తులు గానీ 25వ తేదీ లోగా కార్యాలయానికి పంపాలి..

# జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్





**న్యూఢిల్లీ/హైదరాబాద్:** ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ..కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బపనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇరు రాష్ట్రాల మధ్యజలవివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఎపి సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాలసీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. దిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు-

రాష్ట్రాల తరపున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు- ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఈరోజు వెలుగోడు రిజర్వాయర్ నుంచి తెలుగు గంగకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



చంద్రబాబు నాయుడు గారు రాయలసీమ రైతుల కోసం ఎంత కృషి చేస్తున్నారని. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు నీరు లేక రైతులు చాలా ఇబ్బంది పడ్డారని. ఎన్నోసార్లు మేమే కలెక్టర్ గారితో మాట్లాడి రైతులకు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు....వైసిపి నాయకులు ఎన్డీఏ కూటమి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు చేయడం మానుకొని. ప్రజల కు మేము చేసే మంచిని చూడాలని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...రైతుల కోసం మొన్న శ్రీశైలం వచ్చి చంద్రబాబు నాయుడు గారు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడం జరిగిందని. ఈరోజు మళ్లీ ఇక్కడ తెలుగు గంగ కాలువకు నీటిని విడుదల చేయడం జరిగిందని. రైతులందరి తరఫున సీఎం చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

# బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం

**రాయచోటి, జూలై 15: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలో రాజంపేట సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు .సోమవారం రోడ్డు ప్రమాద బాధితులను రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబీకులను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి పరామర్శించారు ఈ సందర్భంగా ఆయనరాజంపేట ప్రభుత్వాస్పత్రిలో బాధితులను పరామర్శించిన అనంతరం మీడియాతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూనిన్న రాత్రి లారీ బోల్తా పడి. ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకోవడం చాలా బాధాకరం.రోజూవారీ కూలీ పనుల చేసుకునే వారు, విధి లేని పరిస్థితిల్లో ఆ లారీపై ప్రయాణించడం దురదృష్టకరం.ఈ ప్రమాదంలో 5 గురు మహిళలు, 4 గురు మగవారు చనిపోయారు.మరో 5 మందికి గాయాలయ్యాయి.ఇక్కడ స్థానికంగా 4 గురు అడ్మిట్ కాగా, 4 గురిని కడప రిమ్స్ కు రిఫర్ చేయడం, ఒకరిని కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించాం.ఇటువంటి ప్రమాదకర ప్రయాణాలు మంచిది కాదని, ప్రభుత్వాలు చెబుతున్నా..వారి బతుకు తెరువు కోసం.. ప్రయాణం చేసిన పరిస్థితి..చనిపోయిన వాళ్లంతా దాదాపుగా ఒకే కుటుంబానికి చెందిన దగ్గర బంధువులునే విషయం.. మనస్సును మరింత కలసివేచింది..గాయపడ్డ వారి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసిన మంత్రి.ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని సూపరిండెంట్ కు మంత్రి ఆదేశం.ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రితో మాట్లడటం.. ఆయన సూచనల మేరకు బాధితులను పరామర్శించడం జరిగింది..భవిష్యత్తులో ఇటువంటి దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకోకూడదనే కోరుకుంటున్నాం.ఈ కుటుంబాలను ఏ విధంగా ఆదుకోవాలనే విషయం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి, నిర్ణయం తీసుకుంటాం.ఈ ప్రమాద ఘటనపై ఇప్పటికే నివేదికలు అధికారుల నుంచి తీసుకోవడం, ప్రభుత్వానికి పంపడం జరిగింది.బాధిత కుటుంబాలను వీలైనంత మేరకు ప్రభుత్వం ఆదుకుంటుంది.ముఖ్యమంత్రి, ప్రభుత్వం తరపున ఆయా కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం.అక్కడ వర్షం పడటం.. అదే సమయంలో ముందున్న వాహనాన్ని లారీ ఓవర్ టేక్ చేసే క్రమంలో, పక్కకు జారీ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ప్రాథమిక సమాచారం.ప్రమాద స్థలంలో సూచికలు, సైన్ బోర్డులు వంటివి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటే, ఆర్ %డ% బీ శాఖ తరపున ఆయా చర్యలు ఖచ్చితంగా చేపడతాం.భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపడతాంఅన్నమయ్య జిల్లాలో లారీ బోల్తా పడిన రోడ్డు ప్రమాదంలో 9 మంది మరణించిన నేపథ్యంలో.. నేడు రాజంపేట ప్రభుత్వాస్పత్రిలోని మార్చురీలో ఆయా మృతదేహాలను పరిశీలించిన జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి %డ% రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిఅలాగే ఈ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ఆస్పత్రిలో చికిత్స పొందతున్న క్షతగ్రాతులను పరామర్శించిన మంత్రి..ఈ సందర్భంగా గాయపడ్డవారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యాధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశంమంత్రితో కలిసి బాధితులను పరామర్శించిన కలెక్టర్ చామకూర్తి శ్రీధర్, జిల్లా టీడీపీ అధ్యక్షులు సి. జగన్మోహన రాజు, రైల్వే కోడూరు టీడీపీ ఇన్ చార్జ్ ముక్కా రూపానందరెడ్డి, కూటమి పార్టీ నేతలు.అన్నమయ్య జిల్లాలో ఇన్చార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటనలిఅన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంలో లారీ బోల్తా పడి 9 మంది మృతి చెందడం.. పలువురు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో నేటి ఉదయం క్షతగాత్రులను పరామర్శించనున్న అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి %డ% రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో పర్యటించనున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి .లిజిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి అన్నమయ్య జిల్లాలో ఘన స్వాగతం.నేడు అన్నమయ్య జిల్లాకు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి %డ% రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి రాయచోటి నియోజకవర్గంలో పుష్పగుచ్ఛం అందించి, ఘన స్వాగతం పలికిన జిల్లా ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు.గుంతల రహిత రహదారుల మరమ్మత్తుల పనులను సకాలంలో పూర్తిచేసిన ఆర్ అండ్ బీ శాఖ అధికారులను అభినందించిన మంత్రి..గుంతల రహిత రహదారుల మరమ్మతులు పనులకు సంబంధించి బిల్లులు విడుదలలో జాప్యంపై మంత్రి దృష్టికి కాంట్రాక్టర్ల సమస్యలు తీసుకొచ్చిన ఆర్ అండ్ బి అధికారులు.ఈ పనులకు సంబంధించి మరమ్మతులు పనులు చేసిన కాంట్రాక్టర్లకు త్వరితగతిన బిల్లులు వచ్చేలా చూడాలని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా.. త్వరలోనే బిల్లులు విడుదల చేస్తామని తెలిపిన మంత్రి%వీణ=% ప్లాన్ కింద 5 వర్క్ లు.. 53 కి.మీ రూ 20.80 కోట్లతో.. %డ ాు౦% ప్లాన్ కింద 1 వర్క్ 12 కి.మీ రూ. 4.5 కోట్లతో.. నాబార్డ్ కింద 4 వర్క్ల 44 కి.మీ రూ. 11.20 కోట్లతో మంజూరు అయ్యి.టెండర్ దశలో ఉన్న ఈ వర్కులకు త్వరితగతిన ఏజెన్సీ నియమించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులకు మంత్రి ఆదేశం.ఈ ఏడాది మంజూరైన మెయింటెనెన్స్ వర్కులను వర్షాకాలంలోపు పూర్తిచేయాలని ఆదేశించిన మంత్రిలిమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.అన్నమయ్య జిల్లా రెడ్డిపల్లె చెరువు కట్టపై ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై స్పందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.- మామిడికాయల లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా %-% 7 గురి దుర్మరణం బాధాకరం.మృతులు మామిడికాయలు కోసే కూలీల మరణ వార్త దిగ్భ్రాంతికి గురి చేసింది.కూలీల మృతి విషాదకరం, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి.ప్రమాదానికి గల కారణాలపై అధికారులను ఆరా తీసిన మంత్రి.ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా సమగ్ర భద్రతా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలుప్రమాద స్థలంలో సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు. జారీ చేశారు.

## విద్యార్థుల వసతి గృహాల్లో టీబీ స్క్రీనింగ్ పరీక్షలు:

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**




శిరివెళ్ళ:- మంగళవారం నాడు స్థానిక కస్తూర్బా గాంధీ వసతి గృహమునందు వైద్యాధికారి ముఖేష్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది బాలికలకు టిబి స్క్రీనింగ్ పరీక్షలు మరియు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి హెచ్ ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి అన్ని ప్రభుత్వాసు పత్రులలో ఉచితంగా టీబీ మందులు చికిత్స అందిస్తున్నామని తెలిపారు. చికిత్స చేయించుకోని ప్రతి ముగ్గురిలో ఒకరికి క్షయ వ్యాధి బలి కొంటుందని తెలిపారు. నూరు రోజుల టీబీ క్యాంపియన్ లో అధిక రిస్క్ ఉన్న వారిని గుర్తించి అవగాహన కల్పించామని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా టిబీ అధికారి సూచనల మేరకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. 2030 సంవత్సరం నాటికి భారతదేశంలో టీబీ వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఇది గాలి ద్వారా రోగగ్రస్తులు తుమ్మినప్పుడు దగ్గినప్పుడు వ్యాపిస్తుందని, భారతదేశంలో కాలుష్యము ఎక్కువగా ఉండటం వలన వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉందని ముందస్తుగా వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే మరణాలను అరికట్టవచ్చని తెలిపారు. టీబీ వ్యాధిని చికిత్సతో నూరు శాతం నివారించవచ్చని తెలిపారు. టీబీ వ్యాధి లక్షణాలను టీబీ వ్యాధి వ్యాప్తిని మరియు నివారణ గురించి విద్యార్థులకు తెలియజేశారు.ముందస్తుగా వ్యాధిగ్రస్తులను గుర్తించడం పరీక్షించడం చికిత్స చేయడం వల్ల టీబీ వ్యాధిని నయం చేయవచ్చు అని తెలిపారు. విద్యార్థులలో టీబీ వ్యాధి లక్షణాలు కనిపిస్తే ఆస్పత్రిలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి, టీబీ సూపర్వైజర్ శివ, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోట్ల అభిమానుల కోలాహలం

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**




సుపరిపాలనలో తొలియడుగు కార్యక్రమంలో భాగంగా బేతంచర్ల మండల పరిధిలోని కొత్తపల్లి, బుక్కాపురం, అంబాపురం గ్రామాలలో డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి మంగళవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానాన్ని సందర్శించి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం అంబాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు తో కూడిన కరపత్రాన్ని వారికి ఇచ్చి ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి గజమాలతో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించాలి

**పంచాయతీ కార్యదర్శి కు వినతి పత్రాన్ని అందజేసిన కాలనీవాసులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి సచివాలయం 2 పరిధిలోని దేశాయి తాండ సమీపంలో గల బీసీ కాలనీ నందు నీటి సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం రోజున బీసీ కాలనీ యందు నీటి సమస్య తీవ్రతరం అవ్వడంతో ఉదయం పదిన్నర గంటలకు కాలనీవాసులు సచివాలయం ఎదుట ధర్నాను నిర్వహించి తమ నీటి సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి కు వినతిపత్రాన్ని కాలనీవాసులు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో భాగంగా సిపిఎం పార్టీ మండల కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ ఇక్కడ నివసిస్తున్న ప్రజలు నీటి సమస్య పరిష్కరించాలని అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని,బీసీ కాలనీలో గల నీటి సమస్యను పరిష్కరించకపోతే మహిళలతో సచివాలయం ఎదుట తీవ్రతరమైన ధర్నాను నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు.కూలీ పనులకు వెళ్లకుండా నీటి కోసం పడికాపులు కాస్తున్నామని,దగ్గరలో గల పైప్లైన్ ద్వారా నీరు అందించి కాలనీలో నీటి సమస్యకు పరిష్కారం చూపాలని కాలనీవాసులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డోన్ ఎమ్మెల్యే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమా వివరాలు

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



డోన్ నియోజవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బుధవారం నాడు బేతంచర్ల పట్టణంలోని ఉదయం 8 గంటలకు బేతంచర్ల 7వ కౌన్సిల్లో, 9 గంటలకు 8వ కౌన్సిల్లో పాల్గొనుచున్నారని టిడిపి కార్యాలయ సిబ్బంది సమాచారం ఇచ్చారు. కార్యక్రమానికి పాత్రికేయులు, టిడిపి నాయకులు రావాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.



## ఆణికృతిక ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి జులై 15**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా బాబు అగ్రహారంలోని విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను అధికారులు ఏర్పాటు ముమ్మరం చేశారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఉత్సవాలైన ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమైన విషయం విధితమే ఈ నేపథ్యంలో ప్రధాన ఉత్సవాలైన ఈనెల 19 న శనివారం, భరణి 20 న ఆదివారం ఆడికృత్తిక 21 న సోమవారం తెప్పోత్సవం 22 న మంగళవారం కళ్యాణోత్సవం కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఈవో బాపిరెడ్డి తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆర్టీసీ బస్టాండు వెళ్లే మార్గంలోని పూల దుకాణాల సమీపంలో ఉన్న మెట్ల మార్గం ద్వారా వెళ్లాల్సి ఉండగా బాబు అగ్రహారం వద్ద ఉన్న మెట్ల వద్ద నుంచి దర్శనం చేసుకున్న భక్తులు వచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు. స్వామి వారి తేప్పోత్సవానికి కోనేరులో నీరు అడుగంటి పోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని నింపుతున్నారు. ఇక కోనేరులో తలనీలాలు సమర్పించేందుకు ప్రత్యేకంగా చలువ పందిళ్ళు వేస్తున్నారు. ప్రత్యేక స్నానపు గదులు ఏర్పాటు చేస్తున్నారని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారన్నారు. ఇఓ బాపిరెడ్డి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.ఆలయంలో ఉత్సవాలు : ఆడికృత్తిక సందర్భంగా ఆలయంలో వెలసిన చెంగల్వ రాయ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి అంకురార్పణ గావించిన ఉత్సవాల్ని బుధవారం ధ్వజారోహణం జరిపారు

## ఫీజులు పట్టిక వేయాలి.

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్) ఆదోని:-**




%DSF% జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మురళి మాట్లాడుతూ అలాగే ఆదోని డివిజన్ లో ఉన్నటువంటి శారదని కేతన్ ప్రైవేట్ పాఠశాల లో ఫీజుల విషయంలో విచారణ చేసి, అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఫీజులు వసూలు చేస్తూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు... అలాగే స్కూల్ ఫీజు బుక్స్ ఫీజు యూనిఫామ్ ఫీజు బస్సు అంటూ ఇలా అనేక రకాలుగా విద్యార్థులకు తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు... సరే, కనీసం ఫీజులకు తగ్గట్టు అన్న పాఠశాలలో కనీసం పిల్లలకు ఆడుకోవడానికి గ్రౌండ్ లేదు ఉందా, లేదు పార్కింగ్ ప్లేస్ కూడా లేదు... అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే శారదాని కేతన్ ప్రైవేట్ పాఠశాల పై విచారణ చేసి తక్షణమే పాఠశాల యొక్క గుర్తింపు రద్దు చేయాలని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ మండల కార్యదర్శి వినోద్ విక్రమ్ రమేష్ కిరణ్ అబ్దుల్లా వరుణ్ తేజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ కార్యాలయాలను ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పుట్టా

**మైదుకూరు బ్రహ్మంగారిమఠం ఉదయం**



మైదుకూరు నియోజకవర్గం లోని దువ్వూరు తహసిల్దార్ కార్యాలయం తో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మండలంలోని అనేక గ్రామాల నుంచి ప్రజలు రైతులు తరచుగా తహసిల్దార్ కార్యాలయానికి వస్తుంటారని వారు వచ్చిన పనులపై తక్షణమే స్పందించి త్వరితగచన వాళ్ళ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే తహసీల్దారును ఆదేశించారు ప్రజలను తమ ఆఫీసు చుట్టూ తిప్పుకోకుండా ప్రజలకు న్యాయబద్ధంగా పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. మరి ముఖ్యంగా రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వారికి చట్ట ప్రకారం పనులు అయ్యేలా సహకరించాలని తాసిల్దార్ తో పాటు కార్యాలయంలో పనిచేసే ఇతర అధికారులందరినీ ఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశాక అక్కడ కొందరు ఉద్యోగులు విధులకు హాజరైనప్పటికీ హాజరు నమోదు చేయకుండా ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే సంబంధిత సిబ్బందిని మందలించారు అలాగే హాస్పిటల్కి వచ్చినటువంటి పేషెంట్స్ కు సరైన వైద్యం అందుతుందా లేదా అని హారా తీసి వారికి అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలని డాక్టర్ నాదేశించారు ఆస్పత్రిలో పరిశుభ్రత మెరుగుపరచాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీ వీరుపాక్షి రెడ్డి గారి సతీమణి శ్రీమతి గొల్ల ఆనందమ్మ గారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్**

ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీ వీరుపాక్షి రెడ్డి గారి సతీమణి శ్రీమతి గొల్ల ఆనందమ్మ గారు అనారోగ్యంతో కర్నూల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం తుది శ్వాస విడిచారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు,రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ గారు.ఈ విషయాన్ని తెలుసుకొని ఆమె స్వగ్రామమైన ముగితి గ్రామంలో ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వీరుపాక్షి రెడ్డి గారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా,నియోజకవర్గ, పట్టణ,మండల,గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మైదుకూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గా బురుగోల చిన్న ఎంపిక....

**మైదుకూరు బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సహకారంతో... మైదుకూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడిగా బురుగోళ్ల చిన్న ఎంపిక కావడం జరిగిందనిబురుగోళ్ల చిన్న పేర్కన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి బురుగొళ్ల చిన్న శాలువా కప్పి, బొకే అందించి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు, చిన్నా గురించి మాట్లాడుతూ...మైదుకూరు నియోజవర్గంలో యాక్టివ్ గా పనిచేసి, సోషల్ మీడియాను కూడా బలోపేతం చేయాలని కోరారు..నాపై నమ్మకంతో నాకు ఈ పదవిని అందించిన... ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు గారికి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ యాపరాల చిన్న గారికి, మార్కెట్ కమిటీ చైర్మన్ రవీంద్ర గారికి, పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు యాపరాల లక్ష్మీనారాయణ గారికి నా శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను..

# అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలి

బుద్ధు ని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి నిందితులపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి...ఈనెల 28న మదనపల్లిలో దక్షిణాది రాష్ట్రాల ఇండియా కూటమి నాయకులతో జైల్ భరో నిర్వహిస్తాం... భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షులు యు గణపతి పిలుపు...

తథగతుడు గౌతమ బుద్ధుని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి నిందితులపై దేశ ద్రోహం నమోదు చేసి,

కుల వివక్షతో బౌద్ధులను అవమానించి - దురుసు ప్రవర్తనతో దళిత నేతల్ని గాయపరచి , బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేయించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై అట్రాసిటీ కేసు నమోదు చేసి ఎస్పీ ని సస్పెండ్ చేయాలని చిత్తూరు జిల్లా ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు. లినేడు చిత్తూరు జిల్లా కుప్పం పట్టణంలో సుజ్ఞానానంద మీటింగ్ హాలులో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి యం బాలకృష్ణ అధ్యక్షతన పలు ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.



ఈ సమావేశంలో రైతు హక్కుల పోరాట సమితి ఓబుల రాజు, దళిత నాయకులు దేవరాజు మాదిగ, దళిత నాయకులు బాలచంద్రబాబు,రాష్ట్ర , ఆల్ ఇండియా బంజారాసేవాసంగ్ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ , సిపిఎం సీనియర్ నాయకులు శివశంకర్,పలమనేరు బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాసులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కంద స్వామి, ఆర్ పీ ఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవికుమార్, మాట్లాడుతూ, అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం అంకి శెట్టిపల్లి గ్రామంలో ఉన్న బుద్ధుని కొండపై ఇటీవల గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఉన్మాద ఉద్ఘటనపై సకాలంలో మదనపల్లె తాలూకా సిఐ కళా వెంకటరమణ నిర్వాహకుల ఫిర్యాదు స్వీకరించకుండా కేసును నీరు కార్చేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో బుద్ధ అంబేద్కర్ సమాజ్ ఫౌండర్ పిటీఎం శివప్రసాద్ మరియు బౌద్ధులు శాంతియుతంగా దమ్మ దీక్ష చేస్తుండడంతో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అప్రజాస్వామికంగా వ్యవహరించి బుద్ధుని తల నరికి, తల -మొండెం వేరు చేసిన మతోన్మాదుల్ని గుర్తించి, అరెస్టు చేయడం పక్కన పెట్టి, బుద్ధుని తల నరికిన ఉన్మాదంపై రోడ్డుకు సంబంధం లేకుండా శాంతియుతంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ముందు దీక్ష చేస్తున్న వారిని అరెస్టు చేయడానికి పెద్ద సంఖ్యలో పోలీసులను పంపించడాన్నీ వీరు తప్పు పట్టారు . దీక్షకు నాయకత్వం వహించిన బౌద్ధ ఉపాసకులు పీటీయం శివప్రసాద్ ను వెంటనే అరెస్టు చేసి, దీక్ష శిభిరం ధ్వంసం చెయ్యమని ఆదేశాలు ఇవ్వడం దీంతో రెచ్చిపోయిన పోలీసులు శివప్రసాద్ గారిని రిక్వెస్ట్ మీద వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ ఎస్పై ఛాంబర్ లో నిర్బంధించి శివప్రసాద్ పట్ల దురుసుగా ప్రవర్తించగా ఆయన అస్వస్థతకు లోనై గుండెపోటు రావడంతో కనికరం కూడా లేకుండా వారిపై ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడం అప్రజాస్వామిక చర్య అని వీరు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇటీవల పిటిఎం శివప్రసాద్ కోలార్ ఆసుపత్రి లో హార్ట్ సర్జరీ చేసుకున్నారు. శివ ప్రసాద్ అనారోగ్య సమస్యకు పోలీసు డిపార్ట్మెంట్ నైతిక బాధ్యత వహించి ప్రజా ఉద్యమకారులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని వీరు కోరారు.

అన్నమయ్య జిల్లాలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పౌర హక్కుల్ని గాలికొదిలేసి, తన సొంత రాజ్యాంగం అమలు చేస్తున్నారని ,ఏ జిల్లాలోనూ లేని అప్రజాస్వామిక విధానాలు ఇక్కడ అమలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుండడంతో ఎస్పీ అమలు చేస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నించినందుకు దళితులపై ఆయన ఆగ్రహం పెంచుకొని , బౌద్ధ విశ్వాసులపై స్థానిక పోలీసుల ద్వారా తప్పుడు కేసులు కట్టించి భౌతికంగా హింసించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.

భారతీయ అంబేద్కర్ రాష్ట్ర అధ్యక్షులు ఈనెల 28వ తేదీన మదనపల్లి పట్టణంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు తోల్ తిరుమా వలవన్ తో పాటు తెలంగాణ ,కర్ణాటక ,తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని ఇండియా కూటమి మంత్రులు, ఎంపీలు హాజరవుతున్నారని కావున జిల్లాలోని ప్రజాస్వామిక
వాదులు ,
బహుజన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో బాస్ రాష్ట్ర నాయకులు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ కుప్పం మండలం అధ్యక్షులు మన స్వామి, స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగార్జున, బాస్ జిల్లా నాయకులు వినోద్, జిల్లా నాయకులు శంకరప్ప, నియోజకవర్గ నాయకులు ఎల్లప్ప, పలమనేరు నియోజకవర్గం నాయకులు గోపి, మండల నాయకులు సురేష్, నాగభూషణం, వీకోట వైసిపి యూత్ నాయకులు కిషోర్, చంద్రప్ప, తిమ్మరాజులు, మంజు, ప్రజా సంఘాలు అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఆత్మీయత చాటుకున్న చాటగొట్ల

సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా పొదలకూరు మండలం చాటగొట్లలో పర్యటించిన సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతితొలిసారి గ్రామంలో పర్యటించిన సోమిరెడ్డి కుటుంబసభ్యులకు ఘనస్వాగతం పలికిన చాటగొట్ల వాసులుఊరంతా పర్యటించి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన రాజగోపాల్ రెడ్డి, శృతిగ్రామస్తులు తమ దృష్టికి తెచ్చిన పలు సమస్యలకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామని హామీచాటగొట్ల వద్ద ఆర్టీసీ బస్సుల స్టాపింగ్, విద్యుత్ సమస్యల పరిష్కారానికి అదనపు ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, చెరువు కట్ట

పటిష్టానికి భరోసా గ్రామ అభివృద్ధితో పాటు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా చైతన్యం చేయడంలో యువత కీలకపాత్ర పోషించాలని పిలుపురాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమేనని, ఆదరించి ఆశీర్వదించిన ప్రజల రుణం తీర్చుకుంటామన్న సోమిరెడ్డి దంపతులు సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలందరూ తమ కుటుంబసభ్యులని, వారికి ఏ కష్టం వచ్చినా ఇంటి బిడ్డలా అండగా ఉంటామన్న శృతి

## జీరో వడ్డీతో రూ.21 వేల కోట్ల రుణాలు ఇస్తున్నాం: సీఎం రేవంత్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం



జీరో వడ్డీతో రూ.21 వేల కోట్ల రుణాలు ఇస్తున్నాం సీఎం రేవంత్ తెలంగాణలోని 67 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళకు పండుగ పూట ప్రతి ఆడబిడ్డకు 2 చీరల చొప్పున ఇవ్వాలని నిర్ణయించామని సీఎం రేవంత్ తెలిపారు. జీరో వడ్డీతో 21 వేల కోట్ల మేరకు బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పిస్తున్నామన్నారు. ఫ్రీ, బస్‌తో పాటు మహిళా సంఘాలకు వెయ్యి బస్సులిచ్చి కిరాయికి ఇచ్చే విధంగా అవకాశం ఇచ్చాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఇస్తున్నాం. పెట్రోల్ బంక్‌లు, అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో నిర్వహించే బాధ్యత ఇచ్చాం అని అన్నారు.

## పంచాయతీ ఎన్నికలు కలెక్టర్లకు కీలక ఆదేశాలు:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం




తెలంగాణ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు ఇచ్చింది. పోలింగ్ సిబ్బంది డేటాను వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని సూచించింది. ఫిబ్రవరిలో నమోదైన రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది వివరాలను పునఃపరిశీలించాలని తెలిపింది. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండలం, పంచాయతీలు ,వార్డుల సంఖ్య ఆధారంగా వివరాలు ఉండాలంది దీంతో త్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శనం, వాటర్ షెడ్ పనుల పరిశీలన

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



గ్రామీణాభివృద్ధి శాఖ చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ శ్రీ గోపిచంద్ గారు,జిల్లా సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ విజయకుమార్,మరియు వాటర్ షెడ్ కమిటీ చైర్మన్ రాజారెడ్డి మంగళవారం శ్రీ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకొని,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా వారికి ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికారు .అనంతరం వారు పలుగురాళ్లపల్లె గ్రామంలో కొనసాగుతున్న వాటర్ షెడ్ పనుల పురోగతిని పరిశీలించి, పనుల నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ శ్రీ హరికృష్ణ గారు,వాటర్ షెడ్ ప్రాజెక్టు ఆఫీసర్
శ్రీ వేణుగోపాల్ రెడ్డి గారు,ఉపాధి హామీ సిబ్బంది మరియు వాటర్ షెడ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులు మరియు వాటర్ షెడ్ కమిటీ సభ్యులతో చర్చలు జరిపి,గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు మరింత ఫలవంతంగా అమలయ్యేలా అవసరమైన సూచనలు మరియు మార్గదర్శకాలు అందించారు.

## అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి.

ఉదయం న్యూస్ వనపర్తి



రెండు సంవత్సరాల క్రితం వనపర్తి పాత బజారులో పేదలు గుడులను,దర్గాలను స్వచ్ఛందంగా తీసుకుంటే, కోటీశ్వరులు మాత్రం %మీూా% కి సన్మానాలు చేసి... తీసివేసిన కాంపౌండ్ గోడలు కట్టుకున్నారు. ఇదేమి విడ్డూరం. వెడల్పు చేయాల్సిన రోడ్డుపై అడ్డంగా కాలువలు నిర్మించారు ఇదేమి పాలనా?... పాలకులు? .... అని ప్రశ్నిస్తున్న ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈరోజు ఉదయము పాత బజారులోని రామాలయం ముందు రోడ్డుకు అడ్డంగా కట్టిన కాలువను పరిశీలించిన ఐక్యవేదిక నాయకులు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ, గాంధీచౌక్ నుండి గోపాలపేట రోడ్ లో పేదల ఇళ్లు,పేదల గుళ్ళు,దర్గాలు, పేద ఆర్యవైశుల ఇళ్లను కూడా తొలగించారు వారు రోడ్డున పడ్డారు. ఆర్యవైశ్యుల ఫంక్షన్ హాల్ కాంపౌండ్ కూడా తొలగించారు. కానీ ఎలక్షన్ తరువాత %మీూా% కి సన్మానం చేసిన వెంటనే కాంపౌండ్ ను కట్టేశారు. చూసిన అందరూ ముక్కు పై వేలు వేసుకున్నారు. ఎమ్మెల్యే ఈ అపనిందలు మీపై వేసుకోకుండా చూడాలని, మీ వెంబడి ఉండే కొందరి నాయకుల ప్రోద్బలంతో ఇదంతా చేస్తున్నారనీ ప్రజలు అంటున్నారు వెంటనే ఫంక్షన్ హాల్ తొలగించి కన్యకాపరమేశ్వరి అమ్మ వారి గర్భగుడి ముందు నుండి తొలగించి రోడ్డు వెడల్పు చేయగలరు. ప్రజలందరూ ఒకటే అందరికీ ఒకే న్యాయం చేయాలని మా డిమాండ్. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, రాజనగరం రామస్వామి, రాజనగరం రవి, కురుమూర్తి, నాగరాజు, పాత బజార్ వాసులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు నాణ్యత పాటిస్తూ ఇంటి నిర్మాణ పనులు పూర్తి చెయ్యాలని

జిల్లా కలెక్టర్ కె. హైమావతి పేర్కొన్నారు
సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



సిద్దిపేట ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జనగాం నియోజక వర్గం పరిధిలోని జిల్లాలోని 4 మండలాల్లో దాదాపు 415 మంది లబ్ధి దారులకు రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మండలాల వారీగా చేర్యాల 160, కొమురవెల్లి 84, దూల్ మిట్ట 76, మద్దూర్ 95 మొత్తం 415 మంది లబ్ధిదారులకు కలెక్టర్ పంపిణి చేశారు.

అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ. అందరికీ సొంత ఇల్లు అనేది గౌరవ సూచికమని, ఈ సువర్ణ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోని, వచ్చే ముహూర్తం లోగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలి అన్నారు. నిర్మాణం కొరకు 60 గజాలు లోపు స్థలం ఉండాలని, ఇంటి నిర్మాణానికి సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలి తెలిపారు. ఇల్లు మంజూరు అయిన ఆర్థిక స్తోమత లేని నిరూపేద లబ్ధిదారులకు ఎస్.హెచ్.జి ల ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఇసుక సమస్యలు తలెత్తకుండా స్థానిక మండలంలోని తహసీల్దార్, యంపిడిఓ ల ద్వారా 8 ట్రిప్పుల ఇసుక అనుమతులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, నిర్మాణ స్థాయిని బట్టి లబ్ధిదారులకు స్లిప్ ఇచ్చిన రోజే ఇసుకను లబ్ధిదారులు కచ్చితంగా తెచ్చుకోవాల్సిందిగా సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, హౌసింగ్ పిడి దామోదర్ రావు, ఆయా మండలాల సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బద్వేల్ లో జరుగుతున్న భూముల కబ్జాలకు అనధికార భూముల విక్రయాలకు అక్రమాలకు నాకు ఎటువంటి సంబంధం లేదు జ్యోతి పెద్దిరెడ్డి,

బద్వేలు ఉదయం ప్రతినిధి



ఇటీవల కొంతమంది వ్యక్తులు నా పేరును ఉపయోగించి భూకబ్జా, అనధికార భూముల విక్రయాలు, పలు ఇళ్ల స్థలాల్లో అక్రమాలు చేస్తున్నట్టు తెలిసింది. ఆక్రమిత భూముల్లో పంచాయతీల పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇది నా కనుసన్నల్లో జరుగుతున్నట్టు ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ విషయాన్ని పోలీస్, రెవెన్యూ అధికారులు ద్వారా ఆలస్యంగా నా దృష్టికి వచ్చినట్లు బద్వేల్ మండలం గొడుగునూరు గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి జ్యోతి తెలిపారు నేను ఎక్కువగా హైదరాబాద్‌లో ఉండటంతో ఇలాంటివి గుర్తించలేకపోయాను. ఇటీవల అబ్బుసాహెబ్పేట గ్రామం, చింతల చెరువు గ్రామానికి చెందిన కొందరు కొండ భూమిని సాగు చేస్తూ నా పేరు చెబుతున్నారని తెలిసింది. ఇలాంటి కార్యకలాపాలకు నాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తున్నాను. వేరొకరిని నా తమ్ముడిగా చూపిస్తూ, వారి చర్యలకు నన్ను బాధ్యురాలిగా చేస్తూ, కొంతమంది చిన్న చిన్న యూట్యూబ్ ఛానళ్లలో వ్యూస్ కోసం నా మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రకటనల వల్ల నా పరువు, ప్రతిష్ఠలకు భంగం కలుగుతోంది. ఇకపై నా పేరు మీద కానీ, నాకు సంబంధం ఉన్నట్టు వేరొకరిని నా తమ్ముడిగా చూపిస్తూ పత్రికల్లో లేదా యూట్యూబ్ ఛానళ్లలో 'లాండ్ గ్రాబింగ్' అంటూ నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే, తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటాను.నా నిజమైన తమ్ముడు గోడి రవి కుమార్ రెడ్డి ఆయన చాలా కాలంగా పనుల నిమిత్తం బయట జిల్లాలో ఉన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాల వల్ల నా కుటుంబము చాలా బాధ చెందుతుంది.

# వనపర్తిలో ఎమ్మెల్యే కృషితో మిగిలిపోయిన రోడ్ల విస్తరణ పనులు ప్రారంభం ...

ఉదయం న్యూస్ వనపర్తి.



వనపర్తి పట్టణంలో కర్నూల్ రోడ్డు పాన్ గల్ కొత్తకోట రోడ్డులో నిలిచి పోయిన రోడ్ల విస్తరణ పనులు స్థానిక ఎమ్మెల్యే ప్రజల కోరిక మేరకు రోడ్ల విస్తరణ పనులు చేయిస్తున్నందుకు తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష హర్షం వ్యక్తం చేస్తున్నారు ఎంతో కాలం కర్నూల్ రోడ్ పాన్ గల్ కొత్తకోటరోడ్డు విస్తరణకు నోచుకోకపోవడంతో రోడ్డు కటింగ్ పెండింగ్ లో ఉంచినట్లు ప్రచారంలో ఉంది . ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి కర్నూల్ రోడ్ పానగల్ రోడ్డు విస్తరణలో నష్టపోయే బాధితులను స్వయంగా కలిసి వారి అభిప్రాయాలు తీసుకున్నారు . కర్నూల్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత %బూచీ% రమేష్ తన భవనాన్ని స్వచ్ఛందంగా కూలగొట్టుటకు ముందుకు వచ్చినందుకు ఎమ్మెల్యే మెగా రెడ్డి అభినందించారు . భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని వివేకానంద రాజావారి పాలిటెక్నిక్ కళాశాల రోడ్డు నుండి మరి కుంట వరకు పానగల్ రోడ్డు కొత్తకోట రోడ్డు వెడల్పు పనులు వేగవంతంగా చేయిస్తున్నందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతునారు . వచ్చే మున్సిపల్ ఎన్నికల వరకు వనపర్తి లో రోడ్ల విస్తరణ పనులు త్వరగా పూర్తి చెయ్యాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎం ఏ ఖాదర్ పాషా ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి కి జిల్లా కలెక్టర్ మున్సిపల్ ఆర్ అండ్ బి అధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ మేరకు ఆయన రోడ్ల విస్తరణ పనులు చేయిస్తున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి కి జిల్లా అధికారులకుఒక ప్రకటన లో కృతజ్ఞతలు తెలిపారు...

# నల్లగార్లపాడు లో పర్యటించిన ఎమ్మెల్యే అరవింద బాబు

నరసరావుపేట, ఉదయం న్యూస్, జూలై 15 :



నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమన్ని మండల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో సూపరిపాలన జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని, అవినీతికి తావు లేకుండా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమలు సజావుగా జరుగుతున్నాయని, అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి గాడిలో పెడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని, వైసీపీ పాలనకు కూటమి ప్రభుత్వం పాలనకు వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకున్నారనిన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ప్రత్యేక అవసరాలున్న పిల్లలనూ దత్తతకు తీసుకోవాలి:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



విదేశాల నుండి సైతం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని, ఇక్కడి వారు సైతం ఈ పిల్లలను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా నుండి దంపతులు ఐదేళ్ల లోపు చిన్నారిని దత్తత తీసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. దత్తత ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దరఖాస్తు చేసుకున్న వారితో మంగళవారం వెబినార్ లో ముఖాముఖి నిర్వహించారు. వారి కుటుంబ నేపథ్యం, వృత్తి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలసదనం నుండి యూఎస్ఏ దంపతులకు దత్తత ఇవ్వనున్న ప్రత్యేక అవసరాలు ఉన్న ఐదేళ్ల చిన్నారిని చూపించారు. ఈ దత్తతకు సంబంధించి జిల్లా కలెక్టర్ తన నివేదికను తదుపరి దత్తత ప్రక్రియ కోసం దౌత్య కార్యాలయానికి పంపనున్నారు.

దత్తత ఉత్తర్వులు అందజేత: మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్, హైదరాబాద్, తమిళనాడుకు చెందిన దంపతులు కరీంనగర్ శిశు గృహ నుండి పిల్లలను గతంలో దత్తత తీసుకున్నారు. ఈ దంపతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మంగళవారం దత్తత ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ దుర్ధన పర్వీన్, పి.ఓ ఎన్ ఐ సి తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రమశిక్షణతో మెలగాలని సీఐ శ్రీనివాసులు అన్నారు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో నారాయణ పాఠశాలలో ఏ.జి.యం రమేష్ కుమార్ గారి ఆధ్వర్యంలో క్యాబినెట్ ఇన్స్టాలేషన్ ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టణ సి.ఐ వి.శ్రీనివాసులు గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి విద్యార్థి క్రమశిక్షణ తో మెలగాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ తో ఉండాలని క్రమశిక్షణతో ఉండడం విద్యార్థుల కనీస బాధ్యతా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ జాకీర్ హుస్సేన్, డీన్ గిరి ప్రసాద్ లు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు మెడల్స్ ను అందజేశారు.

## సేవా కార్యక్రమం లో ఐదవ వార్డు నెంబర్ వజ్రాల బ్రహ్మయ్య

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డిపల్లి పంచాయతీలోని ఐదవ వార్డు నెంబర్ వజ్రాల బ్రహ్మయ్య మండల కేంద్రంలోని స్మశాన సమీపంలో ఎక్కడ కూడా నీటి సౌకర్యం లేకపోవడంతో పంచాయతీ పైపులైన్ ద్వారా తమ డబ్బులతో పైపులైను ఏర్పాటు చేయడం జరిగినది.ఎవరైనా వ్యక్తి చనిపోయిన తర్వాత దహన సంస్కారాలు నిర్వహించి గతంలో ఆంజనేయ స్వామి వద్ద శుభ్రం అయ్యి వచ్చేవాళ్లు అయితే ఆంజనేయ స్వామి టెంపుల్ వారు వాళ్లు అక్కడ నీటిని వినియోగించుకునేందుకు అభ్యంతరం వ్యక్తం చేయడంతో...వజ్రాల బ్రహ్మయ్య నీటి సౌకర్యం కోసం కులాయిని ఏర్పాటు చేయడం జరుగుతుంది.

# విద్యార్థులకు బాల్యవివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

### తుగ్గలి ఎస్ఐ బాల నరసింహులు.

**తుగ్గలి :ఉదయం న్యూస్:**



కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థులకు తుగ్గలి ఎస్ఐ బాల నరసింహులు,శక్తి టీం తో కలిసి మంగళవారం రోజున అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు మరియు బాలికలపై జరిగే నేరాలను అరికట్టడానికి తీసుకోవలసిన పలు జాగ్రత్తలను సూచనలను విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా బాల్యవివాహాలు చేసుకోవడం ద్వారా నష్టాల గురించి విద్యార్థులకు వారు వివరించారు. మహిళల కట్టుదిట్టమైన భద్రత కొరకు శక్తి టీంను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలియజేశారు. చట్టాల పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండి సమాజంలో చైతన్యవంతులుగా జీవించాలని ఎస్సై బాల నరసింహులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి పోలీస్ సిబ్బంది, శక్తి టీం,రాతన పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన మాండ్ర, ఎమ్మెల్యే..

**ఉదయం న్యూస్:**

గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటన సందర్భంగా నందికొట్కూరు మండలం మల్యాల ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డిగారు, నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య గారు మరియు నాయకులు, అధికారులు.



## పొలం పిలుస్తోంది లో రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చిన వ్యవసాయ అధికారులు

**మైదుకూరు(బ్రహ్మంగారిమఠం)ఉదయం ప్రతినిధి**




మైదుకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని యస్.మైదుకూరు మండలంలోని విశ్వనాథపురం రైతు సేవా కేంద్రం పరిధిలోని విశ్వనాథపురం మరియు అక్కులాయపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంనకు

మైదుకూరు, మండల వ్యవసాయ అధికారి శ్రీ. ఈ.బాల గంగాధర్ రెడ్డి,

రైతు సేవా కేంద్రం సహాయకులు, మరియు కెవికె శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్ అలాగే గ్రామ రైతులు హాజరు కావడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి శ్రీ ఈ. బాల గంగాధర్ రెడ్డి గారు పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది. జింక్ సల్ఫేట్, జిప్సం 50% సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్ కి సంబందించి అందరు పంటలు వేసిన తర్వాత మీ యొక్క ఆర్ ఎస్ కె లో పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోమని రైతులకు సూచించారు. ఇతర పథకాల గురించి రైతు సేవా కేంద్రం అందించే సేవలు గురించి వివరించారు. అలాగే.80% సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించడం జరిగింది.

నోటిఫైడ్ పంటలకు పంటల భీమా చెల్లించాలని కోరారు. ప్రతి రైతు పంటల భీమా గురించి అవగాహన పొందాలి అన్నారు.పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా నోటిఫైడ్ పంటలకు భీమా ప్రీమియం డబ్బులు ఆయా కంపెనీలకు రైతు వాటా ప్రీమియంను రైతులు చెల్లించాలి అన్నారు.

2025 ఖరీఫ్ సీజన్ లో సాగుచేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకొనుటకు అనుమతి పొందిన లేదా నోటిఫైడ్ చేయబడిన పంటలకు భీమా ప్రీమియం చెల్లించాలని రైతులను కోరారు. ఈ సీజన్లో రైతులే ప్రీమియం అమౌంటును మీసేవ కేంద్రంలో గాని గ్రామ సచివాలయంలో కాని కట్టాలన్నారు. పంటల బీమాను రెండు క్యాటగిరీలుగా విభజించారు. 1. దిగుబడి ఆధారిత భీమా పథకం పీఎంఎఫ్బివై 2. వాతావరణ ఆధారిత బీమా పథకం ఆర్డబ్ల్యుడిసిఐఎస్ దిగుబడి ఆధారిత భీమా పథకం. వరి, జొన్న, కంది, మినుము, పసుపు, ఉల్లి పంటలకు జూలై 31వ తేదీ లోపల పంటల బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. వరికి ఎకరానికి 84 రూపాయలు, జొన్నకు 38 రూపాయలు, కందికి 36 రూపాయలు, మినుముకు 38 రూపాయలు, ఉల్లికి 90 రూపాయలు, పసుపు కు 180 రూపాయలు ఇన్సూరెన్స్ కంపెనీ పేరు మీద బీమా చెల్లించాలని తెలియజేశారు. అలాగే వాతావరణ ఆధారిత భీమా పథకం కింద కేటాయించిన పంటలు వేరుశనగ పత్తి అరటి టమోటా నిమ్మ పంటలకు కూడా జూలై 15వ తేదీ లోపల పంటల బీమా ప్రీమియం చెల్లించాలని తెలియజేశారు. వేరుశనగకు ఎకరాకి 560 రూపాయలు, పత్తి పంటకు ఎకరానికి ?2,000, అరటికీ ఎకరానికి 3025 రూపాయలు, చిని నిమ్మకు ఎకరానికి 2750 రైతులు ఇస్కోటోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పేరు మీద బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. బ్యాంకులో రుణాలు పొందిన రైతుల ఇన్సూరెన్స్ ప్రీమియంను సంబంధిత బ్యాంకులే ఇన్సూరెన్స్ కంపెనీకి చేస్తారని తెలిపారు. బ్యాంకులో రుణాలు పొందని రైతులు ఆయా గ్రామాల రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి వారిచే పంట ధృవీకరణ పత్రం తీసుకొని భూమి పాసుబుక్, ఆధార్ కార్డు మరియు బ్యాంక్ పాస్ బుక్ తీసుకుని మీ సేవ కేంద్రంలో సమర్పించి పంటల బీమా పీఎం అమౌంట్ పే చేయాలన్నారు. రైతు సాగు చేసిన పంటలకే పంటల బీమా ప్రీమియం చెల్లించాలని, ఈ క్రాఫ్ నమోదు కూడా చేయించుకోవాలని రైతులకు తెలిపారు. ఫసల్ బీమా పథకం పంట నమోదు లింకు చేయబడిందని పంట నమోదు కాకపోతే అసలు బీమా పథకం వర్తించదని రైతులు గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

**ఏఐటీయూసీ మైదుకూరు నియోజకవర్గ సమితి.**

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం ) ఉదయం ప్రతినిధి**




ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్( ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మైదుకూరు మున్సిపల్ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు మున్సిపల్ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, నియోజకవర్గ కార్యదర్శి ఏ. వి. శివ రామ్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ లు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు, ఆఫీస్ సిబ్బందికి, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి జీవో నెంబర్ 36 ప్రకారం కేటగిరీల వారీగా 21000, 24,500 జీతం అందివ్వాలని, కార్మికులకు పెండింగ్లో ఉన్న 6 డి ఏ లను, రిటైర్డ్ అయిన కార్మికుల గ్రాట్యూటీని సత్వరమే అందించాలని, చనిపోయిన కార్మికుల స్థానంలో కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టవలనని, స్వీపర్లకు కనీస వేతనం 21000 ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలను అందివాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్మికుల పక్షాన ఆందోళనలను, నిరసనలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మైదుకూరు పట్టణ కార్యదర్శి డి. సుబ్బరాయుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు బి. పీరయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పి. వెంకటసుబ్బయ్య, కార్మికులు బి. రాజారావు, జెర్మియా,

బి. వెంకటసుబ్బయ్య, మల్లికార్జున, నరసింహులు, సాలమ్మ, కళ్యాణ్ తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కార్యకర్తలను దోచేస్తోన్న 'కొండపి' వైకాపా ఇన్‌ఛార్జి...!?

**ఉదయం ప్రతినిధి**




అతని దగ్గర వందల కోట్లు సొమ్ములు మురిగిపోతున్నాయని వైకాపా అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వెనుకా ముందు చూడకుండా ఆయనకు ఎమ్మెల్యే సీటు ఇచ్చారు..తరువాత మంత్రిని చేశారు..తరువాత మరోసారి ఎమ్మెల్యే సీటుతో పాటు ఎన్నికల్లో గెలవడానికి సుమారు రూ.35కోట్లు ఇచ్చారు. అయితే..ఈ కోటీశ్వరుడు మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత పార్టీ కార్యక్రమాల భారాన్ని స్థానిక కార్యకర్తలపైనే రుద్దేస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీ తరుపున ఎటువంటి కార్యక్రమం నిర్వహించాలన్నా..కార్యకర్తలే సొమ్ములు ఇవ్వాలని వారిని వేధిస్తున్నారట. మొన్నటికి మొన్న ఆయన పుట్టిన రోజు వేడుకలు నిర్వహించాలని నియోజకవర్గ కార్యకర్తలను బలవంతం చేసి వారి చేత లక్షలు ఖర్చు చేయించారట. దీంతో పార్టీ కార్యకర్తలు ఇదెక్కడ గోలరా...బాబూ అంటూ రగిలిపోతున్నారట. ఆయనకేదో.. కోట్లు ఉన్నాయంటే..ఆయనే ఖర్చు చేసుకుంటారని భావిస్తే..ఆయన మాత్రం తమను దోచేస్తున్నారని వాపోతున్నారు. ప్రకాశం జిల్లా కొండపి వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదిమూలపు సురేష్ వ్యవహారాలపై స్థానిక నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆయన ప్రతి దానికి తమతోనే ఖర్చు చేయిస్తున్నారని, ఇలాంటి నేతను తమ నియోజకవర్గానికి ఎందుకు పంపారని వారు అధిష్టానంపై విమర్శలు గుప్పిస్తున్నారట. ముందు ఆయనకు బాగా సొమ్ములు ఉన్నాయి..ఉన్నతోద్యోగం చేసి వచ్చారు కనుక పార్టీని బాగా చూసుకుంటారని వారంతా భావించారు. అయితే..2024 ఎన్నికల్లో యర్రగొండపాలెం నుంచి ఆయనను కొండపికి బదిలీ చేశారు. ఈ ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని జగన్ స్వయంగా రూ.35కోట్లు పంపించారట. అయితే..ఆ సొమ్ముల్లో మెజార్టీ సొమ్ములను ఆయన ఖర్చుపెట్టకుండా దాచుకున్నారట. దీంతో..పార్టీ ఘోరంగా ఓడిపోయిందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన సొమ్ము ఖర్చు పెడితే..అంత ఘోరంగా ఓడిపోయేవారు కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం ఇచ్చిన సొమ్మును దాచుకుని, ఇప్పుడు పార్టీ కార్యక్రమాల కోసం కార్యకర్తలను వేధిస్తున్నారని, దీనిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా బహిరంగంగానేచెబుతున్నారు. ఒకవైపు పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పుంజుకుంటుంటే..ఇక్కడ మాత్రం మరీ వెనకబడిపోతుందని, దీనికి సురేష్ వ్యవహారశైలే కారణమని వారు చెబుతున్నారు. నియోజకవర్గంలో ఉండకుండా, చుట్టపుచూపుగా వస్తున్నారని, వచ్చినప్పుడు కార్యకర్తల చేత ఖర్చులు పెట్టిస్తున్నారని ఇలా అయితే..పార్టీ ఎలా పుంజుకుంటుందని వారు ప్రశ్నిస్తున్నారు.మొన్నటికి మొన్న 7వేల మందితో సభ పెడుతున్నానని చెప్పిన ఆయన కార్యకర్తలను సొమ్ముల కోసం వేధించారట. కొందరు కార్యకర్తలను చికెన్ ఖర్చు పెట్టుకోవాలని, మరి కొందరు మండపం ఖర్చులు పెట్టుకోవాలని, నగరి మాజీ ఎమ్మెల్యే ఆర్.కె.రోజా ను తీసుకువచ్చినందుకు అయిన రూ.50వేల ఖర్చు ఒక డాక్టర్ చేత పెట్టించారట. పెద్దిరెడ్డి అనే డాక్టర్ చేత రూ.60వేలు ఫొటోలుకు ఇప్పించుకున్నారు. బచ్చుల కోటు అనే అతని చేత స్టేజీకి రూ.1,20,000/- పెట్టించారు. మిట్టపాలెం కొండయ్య చేత చికెన్ కోసం రూ.40వేలు ఖర్చు చేయించారు. ఫ్లెక్సీలకు, తాగు నీటికి మరో ఇద్దరి చేత తలో లక్ష వసూలు చేశారట. ఇదొక్కటే కాదు..ఇంకా ఇతర ఖర్చులు నాయకులు రావడానికి ఖర్చులు ఇవన్నీ కార్యకర్తల నుంచే వసూలు చేసి వారిని దోచేస్తున్నారట. ఒక రూ.10లక్షలు ఖర్చు పెట్టలేని వ్యక్తికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవి అవసరమా..? అంటూ స్థానిక కార్యకర్తలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విషయంపై తాము పార్టీ అధినేత జగన్‌కు, సజ్జల రామకృష్ణారెడ్డికి, సుబ్బారెడ్డికి ఫిర్యాదులు చేశామని వారు చెబుతున్నారు. మొత్తం మీద వందలాది కోట్లకు అధిపతి అయిన సురేష్ ఇలా కార్యకర్తల వద్ద నుండి ముక్కుపిండి వసూలు చేయడంపై జిల్లా పార్టీలో చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఇది ఇలా ఉంటే నియోజకవర్గంలో పార్టీ బ్రహ్మాండంగా ఉందని వైకాపాకు మద్దతు ఇచ్చే ఛానెల్‌తో ఇన్‌ఛార్జి ఇంటర్వ్యూలు ఇప్పిస్తున్నారు. దీనిలో ఏదో మతలబు ఉందనే ప్రచారం కార్యకర్తల్లో ఉంది. వైకాపా స్థాపించిన దగ్గర నుంచి ఇక్కడ వైకాపా గెలవలేదు. జగన్‌కు బ్రహ్మరథం పట్టిన 2019 ఎన్నికల్లోనూ ఇక్కడ వైకాపా ఓడిపోయింది. 2014, 2019, 2024ల్లో వరుసగా మూడు సార్లు ఇక్కడ వైకాపా ఓడిపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో ఇక్కడ వైకాపా ఇన్‌ఛార్జి ఎంత గట్టిగా పనిచేయాల్సి ఉందో అధిష్టానం గుర్తించాలని పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

## ప్రభుత్వ ప్రతినిధులుగా సీనియర్ IAS అధికారులు




తమిళనాడు రాజకీయ చరిత్రలో తొలిసారి ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ నేతృత్వంలోని అధికార డీఎంకే ప్రభుత్వం నలుగురు సీనియర్ IAS అధికారులను ప్రభుత్వ ప్రతినిధులుగా నియమించింది. ముఖ్యమైన సమాచారాన్ని, పలు శాఖల అభివృద్ధిని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ నియామకాలు జరిగాయి. ఇది రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు 8-9 నెలల ముందు స్టాలిన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. ప్రభుత్వ అధికారిక ప్రకటన ప్రకారం సీనియర్ ఐఏఎస్‌లు జె.రాధాకృష్ణన్, గగందీప్ సింగ్ బేడి, ధీరజ్ కుమార్ మరియు పి. అముదాలను ప్రభుత్వ ప్రతినిధులుగా వ్యవహరిస్తారు. తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సంచలనం సృష్టిస్తోంది. గతంలో ప్రభుత్వంపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిని, అర్థం లేని ప్రచారాలను తిప్పికొట్టడానికి ఓ ఫేక్ న్యూస్ చెక్ యూనిట్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. కాగా మరోవైపు ప్రభుత్వ సమాచారశాఖ IAS ఉన్నా..ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్‌లను ప్రభుత్వ ప్రతినిధులుగా నియమించడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ నలుగురు IAS అధికారులను ప్రతినిధులుగా నియమించడం ద్వారా, ప్రభుత్వం సమాచారాన్ని సమయానికి, ఖచ్చితంగా ప్రజలకు చేరవేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం. వీరు ఇతర శాఖలతో సమన్వయం చేస్తూ మీడియా సమావేశాల ద్వారా ప్రజలకు సమాచారం అందిస్తారు. ప్రతి అధికారికి కొన్ని శాఖలు కేటాయించారు. సంబంధిత శాఖల కార్యదర్శులు తగిన సమాచారం వారికి అందిస్తారు. ఈ నలుగురూ పాలనలో విస్తృత అనుభవం కలిగినవారు, వివిధ బాధ్యతలు నిర్వహించారు.

జె. రాధాకృష్ణన్: పాఠశాల విద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమం, ఇంధన శాఖ, ఆహార మరియు వినియోగదారుల సంరక్షణ, మానవ వనరుల నిర్వహణ వంటి శాఖలు.గగందీప్ సింగ్ బెడి: గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ పరిపాలన, పరిశ్రమలు మరియు వాణిజ్యం, మత్స్య, పాలు.ధీరజ్ కుమార్: హోం, నిషేధం మరియు మద్యపాన నియంత్రణ.పి. అముదా: రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, సామాజిక సంక్షేమం, మహిళా శక్తీకరణ, ప్రత్యేక కార్యక్రమాల అమలు.

ఈ నిర్ణయం తదుపరి ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వానికి ప్రజల వద్ద విశ్వాసాన్ని పెంచేందుకు తీసుకున్న చర్యగా భావిస్తున్నారు.

# మీ డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా




**నరసరావుపేట, ఉదయం న్యూస్, జూలై 15 :**

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని చేస్తున్న సమ్మె మంగళవారానికి మూడవరోజు చేరింది. మూడవరోజు సమ్మె శిబిరానికి సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు విజయకుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయులు నాయక్, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయరాజు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలుపుతూ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సమ్మె విజయవంతం కావడానికి తమ సంఘం తరపున కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎల్ఏ లకు వినతి పత్రాలు ఇవ్వాలనే పిలుపులో భాగంగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కార్యాలయం వరకు కార్మికులు ప్రదర్శనగా వెళ్లి వారిని కలిసి మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేయవలసిందిగా కోరడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ మీ డిమాండ్లు న్యాయమైనవి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# శభాష్ పురం గ్రామంలో వైసిపి వారిపై దాడులు జరగలేదు

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



మండల పరిధిలోని గల శభాష్ పురం గ్రామంలో వైసీపీ వారిపై టిడిపి నాయకులు ఎటువంటి దాడులు చేయలేదని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు,స్థానిక టిడిపి నాయకులు ఆదినారాయణ,మోహన్, శ్రీరాములు లు తెలియజేశారు. మంగళవారం రోజున వారు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బెల్ట్ షాపులు విషయంపై జరిగిన విషయాన్ని పార్టీలకు అంటగట్టడం సరికాదని,గ్రామంలో ఎలాంటి గొడవలు జరగలేదని వారు తెలిపారు.అయితే ఈ సంఘటనను వైసిపి నాయకులు పెద్దదిగా చేసి ఆరోపించడం సరికాదన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలులో పెట్టించిన ఘనత వైసిపి నాయకులకే చెందుతుందని వారు తెలియజేశారు.అలాంటి సంఘటనలను మేము చేయడం లేదని అన్నారు.శభాష్ పురంలో జరిగిన చిన్న సంఘటనను వైసిపి నాయకులు గ్రామానికి వెళ్లకుండా ఎలాంటి విచారణ చేయకుండా, విషయం తెలుసుకోకుండా,గ్రామానికి చెందిన ఒక వైసీపీ నాయకుడు మాటలు విని ప్రశాంతంగా ఉన్న గ్రామాన్ని పత్రికలలోకి ఎక్కించడం సరికాదని వారు తెలిపారు.అలాగే వైసిపి నాయకులను గ్రామం నుండి వెలగొట్టారని మాట్లాడడం సరికాదని అన్నారు.ఎవరు మా గ్రామం నుండి వైసీపీ నాయకులు ఊరు వదలి వెళ్లలేదని తెలిపారు.ఇలా జరగడం వల్ల తమ గ్రామానికి చెడ్డపేరు వస్తుందని వారు ఆవేదన చెందారు.ఇకనైనా వైసీపీ నాయకులు ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండి గ్రామంలో జరిగిన విషయాలను తెలుసుకొని ప్రజలకు తెలియజేయాలని

వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు,మారెళ్ళ సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,టిడిపి మండల ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి,రాతన గోవిందరెడ్డి,కోతికొండ బ్రహ్మానంద రెడ్డి,జొన్నగిరి కృష్ణ, ఎద్దులదొడ్డి శ్రీనివాసులు గౌడ్,మాజీ ఎంపిటీసీ వల్లే వెంకటేష్,బొజ్జన్న,రాతన మైరాముడు తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని బస్సులు సీజ్ చేయండి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కోట సాయికుమార్**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూలై 15 :**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల ఆర్టీవో కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాంబాబు కి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ, పిడుగురాళ్ల మండలంలో కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యాసంస్థల బస్సుల్లో విద్యార్థుల్ని ఎక్కువ మొత్తంలో ఎక్కిస్తున్నారని ఇన్స్పెక్టర్ రాంబాబు దృష్టికి తీసుకువెళ్లారు. పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు రోహిత్ మాట్లాడుతూ, బ్రేకింగ్ లేని బస్సులను తీసివేసి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కొమ్ము బెనర్జీ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దళితులను అణచివేస్తే అడ్రస్ లేకుండా పోతారు

**-సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



దళితులపై దాడులు, అణచివేత, ఊరు బహిష్కరణ అంటే కార్యకలాపాలకు పాల్పడితే చరిత్రలో అడ్రస్ లేకుండా పోతారని సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ తెలిపారు.
జులై 15 నుండి 'దళిత ఐక్య వేదిక" జిల్లా అధ్యక్షులు ఎన్.నారాయణ జిల్లాలోని దళితుల భూముల భూకబ్జాలకు వ్యతిరేకంగా చేస్తున్న "రిలే నిరాహారదీక్షల"శిబిరాన్ని భారత కమ్యూనిస్టుపార్టి (మార్క్సిస్ట్) కడపజిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ సందర్శించి తన సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కడపజిల్లాలోని 36 మండలాలలో దళితుల భూముల కబ్జా, వివక్షత, గ్రామ బహిష్కరణలు, దాడులు, హక్కుల హరణ ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా జరుగుతున్నాయని ఆరోపించారు. దళిత బహుజన వర్గాల బాధితులు ఒంటరి పోరాటాలు చేస్తున్నారని, వారికి మనోధైర్యాన్ని కల్పించే సంఘీభావ పోరాటాలు సమాజంలో రావాల్సిన అవసరం ఉందన్నారు. దళిత జనుల బాధాతత్పరిత జీవితాలు వింటే దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయన్నారు. గ్రామీణ ధనిక పెత్తందారీ వర్గాల అణిచివేతతో గ్రామాల్లో మానవత్వం నిర్వీర్యం అవుతోందని ఆరోపించారు. కులతత్వం గుమ్మాల ముందు గజ్జకట్టి ఆడుతూ పెను ప్రమాదంగా విస్తరిస్తోందన్నారు. దళిత చైతన్యానికి వర్గ దృక్పథం కలిగిస్తేనే సామాజిక మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో సామాజిక న్యాయ పోరాటాలు "కులవివక్షత వ్యతిరేక పోరాట సంఘం" ఆధ్వర్యంలో ప్రారంభిస్తామన్నారు. పేదలపై కపట ప్రేమ కురిపిస్తున్న పాలక ప్రభుత్వాల గుట్టు రట్టుచేయాలని పిలుపునిచ్చారు. పాలక, ప్రతిపక్ష పార్టీలు ఏవైనా, పరోక్షంగా ప్రభుత్వాలే గ్రామాల్లో దోపిడి, పీడనను, దౌర్జన్యాన్ని ప్రోత్సహించి అండగా నిలుస్తున్నాయని విమర్శించారు. గ్రామీణ ఆధిపత్య వర్గాలతో ప్రభుత్వాలు రాజీపడి పాలిస్తున్నాయని ఆరోపించారు. కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య మాట్లాడుతూ.. కలెక్టర్ ఆఫీసుకు కూత వేటు దూరంలో కడప మండలంలోని పాతకడప దళితులకు 5 దశాబ్దాల క్రిందట నాటిప్రభుత్వం సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇస్తే, స్థానిక గ్రామీణ ధనిక పెత్తందారి వర్గాలు తమపరం చేసుకుని, నకిలీ రికార్డులు సృష్టించి, వెంచర్లువేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారని, దళితుల భూములు కాపాడడంలో పాలక ప్రభుత్వాల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు వైఫల్యం చెందారని వారు ఆరోపించారు. దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎన్.నారాయణ మాట్లాడుతూ.. కాశినాయన మండలం మూలపల్లె గ్రామంలో దళితుల భూములు ఆక్రమించుకొని అనుభవించుకుంటున్నారని ప్రశ్నించి, పై అధికారులకు ఫిర్యాదు చేస్తే చంపుతామని బెదిరిస్తున్నారని, అధికారులుకూడా చూసి చూడనట్టుగా వెళుతూ బాధితులపైనే బలప్రయోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రౌడీయిజంతో అన్యాక్రాంతం చేసుకున్న దళితుల భూములు దళితులకే తిరిగి ఇప్పించి, రక్షణ కల్పించాలని వారు జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. వారితో పాటు సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి డబ్ల్యు.రాము., కె.వి.పి.ఎస్. జిల్లా ఉపాధ్యాక్షులు ముత్యాల జార్జి జిల్లా నాయకులు జితేంద్ర., ,ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు మునెయ్య, బి సి.సంఘం జిల్లా నాయకులు వెంకటసుబ్బయ్య తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.

# పిడుగురాళ్లలో మున్సిపల్ కార్మికులు వంటా వార్పు



**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూలై 15 :**

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మూడవరోజు పిడుగురాళ్ల పట్టణంలో సమ్మె శిబిరము వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మూడు రోజులుగా ఇంజనీరింగ్ కార్మికులు సాలిచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతూ నిరసన తెలియజేస్తుంటే, ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించగా పొగ, వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ సోకస్ నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. నిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరని, సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26వేలు కు పెంచాలని, నైపుణ్యాన్ని బట్టి వేతనాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె శిబిరాన్ని పిడుగురాళ్ల పట్టణంలో ప్రముఖ వైద్యులు వైసిపి నాయకులు చింతలపూడి అశోక్ బాబు సమ్మె శిబిరాన్ని సందర్శించి, తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమస్య పరిష్కారం అయ్యేవరకు మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు దీకొండ వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వర్లు శిబిరాన్ని సందర్శించి తమ మద్దతును తెలియజేశారు. ఈ సమ్మె శిబిరం లో ఇంజనీరింగ్ కార్మికులు వెంకయ్య ,సారధి, మధుబాబు, వేముల శ్రీనివాసరావు, గాలి పవన్ కుమార్ ,నాగురు ,హుస్సేన్ ,జి విజయ్ కుమార్, సాగర్, శ్రీనాథ్, అమ్మరాజు శ్రీనివాసరావు ,రమేషు, సురేషు, సుభాని, కొక్కెర శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రత్నబాబు, కే తిరుపతిరావు, బాలస్వామి, వాస ప్రతాపు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట.

**ఉదయం న్యూస్ వనపర్తి**



కనీ విని ఎరుగని రీతిలో మహిళా శక్తి సంబరాలు.అశేషంగా తరలివచ్చిన మహిళలు.38 కోట్ల 80 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం స్వయం సహాయ సంఘం మహిళలకు ఇకనుండి 10 లక్షల లోన్ భీమా మరియు ప్రమాద బీమాఇందిరమ్మ ఇళ్లు కట్టుకుంటే గృహ ప్రవేశానికి చీర, పంచె తీసుకొని మీ గృహ ప్రవేశానికి వస్తా.వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డివనపర్తి జిల్లా కేంద్రంలోనీ %=+% గార్డెన్ లో మంగళవారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కనివిని ఎరుగని రీతిలో జరిగాయిజిల్లా నలుమూలల నుంచి మహిళలు అశేషంగా తరలివచ్చారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గారి లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్ద పీఠ వేయడం జరుగుతుందన్నారు. ఒకప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి మహిళలకు పావల వడ్డీ రుణాలు అందించిందనిగత %దీ=హా% ప్రభుత్వం 10 సంవత్సరాల్లో మహిళలకు పావులా వడ్డీ రుణాలు అందించలేకపోయిందన్నారు. తిరిగి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మొదటి సంతకం చేశారన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా బస్సులకు యజమానులను చేసేందుకు రాష్ట్రంలో మహిళా సంఘాలకు 1000 బస్సులను ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా వనపర్తి జిల్లాకు ఆరు బస్సులు వచ్చాయని ఇప్పుడు ఒక్కో బస్సు ద్వారా నెలకు రూ.69 వేలు అద్దె రూపంలో మహిళా సంఘాలకు ఆదాయయం సమకూరుతుందన్నారు.
ప్రతి జిల్లాలో జిల్లా మహిళా సమాఖ్య భవనాలు ఉండాలనే ఉద్దేశంతో ప్రతి జిల్లాకు ఐదు కోట్ల రూపాయల వ్యయంతో మహిళా సమాఖ్య భవనం మంజూరు చేసింది అన్నారు. వనపర్తి జిల్లాలో సైతం మహిళా సమాఖ్య భవనం నిర్మాణంలో ఉందని త్వరలోనే పూర్తి చేసి మహిళలకు అప్పజెప్పడం జరుగుతుందన్నారు
500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఇంకా ఎవరికైనా రానివారికి నెల రోజుల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపించి అర్హులందరికీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా 5 లక్షల రూపాయల ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు.రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారుజిల్లాలో 2 మెగా వాట్ ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఇవ్వడం జరిగిందన్నారుఅదేవిధంగా పెట్రోల్ బంకులు నిర్వహించి వాటి ద్వారా లబ్ధి చేకూర్చడానికి పెట్రోల్ బంకులు మంజూరు చేయడం జరిగింది మహిళా సంఘాలలో ఉన్న సభ్యులకు ఇకనుండి ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల బీమా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా లోన్ భీమా సైతం కల్పించడం జరిగిందిలోన్ తీసుకున్న మహిళా చనిపోతే లోన్ మాఫీ అవుతుందన్నారు. రాష్ట్రంలో పేదలందరికీ సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు
ఎన్నో సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కొరకు ఎదురుచూస్తున్న మహిళలకు ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు వనపర్తి జిల్లాలో 5350 కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని ఇప్పుడు మంజూరైన వారందరూ ఇల్లు కట్టుకుంటే గృహప్రవేశానికి సారీ, పంచేతో గృహప్రవేశానికి వస్తానని ఎమ్మెల్యే మహిళలకు చెప్పారుఇప్పుడు మంజూరు కానీ వారికి మలి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో లాక సంవత్సరాల ఎదురు చూడకుండా నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పెళ్లి అయిన రెండు నెలల్లోనే అందజేయడం జరుగుతుందన్నారు. పేద కుటుంబాల్లో పెళ్లి జరిగితే తులం బంగారం, మహిళలకు 2500 ఆర్థిక సహాయం, పెన్షన్లు వంటి కొన్ని హామీలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని సైతం త్వరలోనే తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఒక కుటుంబం బాగుండాలంటే ఆ కుటుంబంలో మహిళ విద్యావంతురాలు, ఆర్థిక స్వావలంబన పొంది ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందన్నారు. మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు ముందుకు వస్తే రుణాలు ఇచ్చి ప్రోత్సహించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.బి లివ్యాపారాలు చేసేందుకు నైపుణ్య శిక్షణ సైతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా మహిళా సమాఖ్యలకు, మండల మహిళా సమాఖ్యలకు స్వంత భవనాలు ఉండేందుకు మహిళా సమాఖ్య భవనం మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు 50 వేల ఏకరూప దుస్తులను మహిళా సంఘ సభ్యుల ద్వారానే కుట్టించడం జరిగిందన్నారు.వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు తమకిష్టమైన రంగాల్లో వ్యాపారం చేసుకోడానికి ముందుకు వస్తే ప్రభుత్వం బ్యాంకు రుణాలు ఇప్పించి ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని తెలియజేశారు.లిబి బిలికార్యక్రమానికి అధ్యక్షత వహించిన పి.డి.డీఆర్డిఒ ఉమా దేవి వనపర్తి జిల్లాలో మహిళా సాధికారితకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. అనంతరం ప్రతి మండల సమాఖ్య నుంచి 5 మంది ఉత్తమ మహిళా సంఘాల సభ్యులకు సన్మానం చేశారు. 2025- 26 సంవత్సరానికి వడ్డీ లేని బ్యాంకు రుణాలు రూ.29.28 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు ఇచ్చారు. మహిళా సంఘాలకు ప్రమాద బీమా, లోన్ భీమా చెక్కు రూ. 16,10,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సభ్యులు శంకర ప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత,మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షులు సంధ్యారాణి, నిర్మల, స్వప్న, ఇందిరా, మహేశ్వరి, శాంతమ్మ, శ్రీలత రెడ్డి, ధనలక్ష్మి కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల అభిమానుల కోలాహలం



**బేతంచర్ల, ఉదయం న్యూస్:**

సుపరిపాలనలో తొలియడుగు కార్యక్రమంలో భాగంగా బేతంచర్ల మండల పరిధిలోని కొత్తపల్లి, బుక్కాపురం, అంబాపురం గ్రామాలలో డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి మంగళవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానాన్ని సందర్శించి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం అంబాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు తో కూడిన కరపత్రాన్ని వారికి ఇచ్చి ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి గజమాలతో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రాసి పెట్టుకోండి.. వచ్చే మూడేళ్లలో..





తెలంగాణ: జాగృతి కార్యకర్తల దాడితో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత, ఆమె కుటుంబమే తనను చంపించడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. బీసీ ఉద్యమాన్ని ఆపాలని చూస్తే పొరపాటేనని హెచ్చరించారు. తన కార్యాలయంపై జరిగిన దాడిలో కవిత అనుచరులు గన్‌మెన్ నుండి తుపాకీ లాక్కొని కాల్పులకు ప్రయత్నించారని మండిపడ్డారు. కవిత ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా మిమ్మల్ని పాతాళానికి తొక్కేస్తానని శపథం చేశారు.

తన కార్యాలయంపై జాగృతి కార్యకర్తలు దాడి చేయడంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత , ఆమె కుటుంబం తనను చంపడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఇలాంటి దాడులతో బీసీ ఉద్యమం ఆగిపోతుందని అనుకుంటే పొరపాటేనని మల్లన్న అన్నారు. ఉదయం 11.30 గంటల సమయంలో 30 మంది తన కార్యాలయంపై దాడి చేశారని మల్లన్న చెప్పారు. తన గన్‌మెన్లు ఆపడానికి ప్రయత్నించినా తోసుకుంటూ లోపలికి వచ్చారని తెలిపారు. కవిత అనుచరుల దాడిలో తన చేతికి గాయమైందని చెప్పారు. తన గన్‌మెన్ నుంచి తుపాకీ లాక్కొని కాల్పులు జరిపేందుకు ప్రయత్నించారని మల్లన్న ఆరోపణలు చేశారు. ఈ తరహా దాడులు చేసినంత మాత్రాన బీసీలు, అణగారిన వర్గాల కోసం చేసే ప్రయత్నాలు ఆగవని మల్లన్న స్పష్టం చేశారు. మరింత ఉత్సాహంతో ముందుకెళ్తామని ఆయన అన్నారు. ఇలాంటి వాటికి తాను భయపడనని ఆయన తేల్చి చెప్పారు. 'రాసి పెట్టుకోండి.. రానున్న మూడేళ్లలో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కే బాధ్యత మాది" అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బీసీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో తాము పోరాడుతున్నామని మల్లన్న తెలిపారు. ప్రభుత్వం తమ సలహాలను స్వీకరిస్తోందని, పొరపాట్లు జరిగితే సరిచేసుకుంటోందని ఆయన అన్నారు. ఈ విషయంలో కవితకు ఎందుకు బాధ కలుగుతుందో అర్థం కావడం లేదని మల్లన్న ప్రశ్నించారు.

రాజకీయ ఉనికి కోసం అయితే కేసీఆర్‌ను అడగాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ కవితకు తండ్రి కేసీఆర్, అన్న కేటీఆర్‌పై ఉన్న కోపం.. తమపై చూపిస్తే కుదరదని మల్లన్న అన్నారు. 10 ఏళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని మీ కుటుంబం దోచుకుందని మల్లన్న ఆరోపించారు. ఇలాంటి దాడులతో మరింత దిగజారి ప్రజల్లో చులకన కావడం తప్ప ఇంకేమీ ఉండదని ఆయన అన్నారు. సహచర ఎమ్మెల్సీపై దాడులకు ప్రేరేపించిన కవిత ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని మల్లన్న డిమాండ్ చేశారు. 'మా కార్యాలయంలో పడిన రక్తపు మరకల సాక్షిగా ప్రజాక్షేత్రంలోకి వెళ్తాం' అని ఆయన అన్నారు. కాగా, జాగృతి కార్యకర్తలను అదుపుచేయడానికి మల్లన్న గన్‌మెన్ గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ సమయంలో ఓ బుల్లెట్ జాగృతి కార్యకర్త భుజం మీదుగా దూసుకెళ్లడంతో అతడికి గాయమైంది.

# మిస్సైన ఆర్మీ జవాన్... శ్రీశైలం డ్యామ్ సమీపంలో

మహబూబాబాద్: ఆర్మీ జవాన్ భార్య అనారోగ్యం పాలవడంతో అతడికి సెలవు దొరకలేదు. అయినా ఊరికి వచ్చి ఆమెకు శస్త్రచికిత్స చేయించాడు. విధులకు తిరిగి వెళ్తూ అతడ బంధువుకు ఫోన్ చేసి తన గురించి వెతకొద్దని చెప్పి అదృశ్యమయ్యాడు. రెండు రోజుల కింద ఇది జరిగింది. శ్రీశైలం డ్యామ్ దగ్గర అతని కారు, ఫోన్ కనిపించడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. సెలవు ఇవ్వకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడా అనే అనుమానాలు ఉన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని గాలిస్తున్నారు.

ఆర్మీ జవాన్ .. తన భార్య అనారోగ్యానికి గురికావడంతో సెలవు కోసం దరఖాస్తు చేశాడు. అయితే, ఉన్నతాధికారులు అతడి దరఖాస్తును తిరస్కరించినా.. ఊరికి వచ్చి ఆమెకు సర్జరీ చేయించాడు. అనంతరం డ్యూటీకి వెళు న్నానని చెప్పి బయలుదేరాడు. తర్వాత తన బంధువుకు ఫోన్ చేసి తనకోసం వెతకొద్దని, పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోమని చెప్పి.. ఫోన్ కట్ చేశాడు.



అప్పటి నుంచి అతడి ఆచూకీ తెలియకుండాపోయింది. దీంతో కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైన అతడి కోసం గాలిస్తోంది. చివరికి అతడి కారు, మొబైల్ ఫోన్ శ్రీశైలం డ్యామ్ సమీపంలో గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గిరిపురం గ్రామానికి చెందిన నవీన్ ఆర్మీలో జవాన్‌గా పనిచేస్తున్నాడు. అతడు రోజులుగా కనిపించడం లేదు. డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి వెళ్ళిన నవీన్, శ్రీశైలం వైపు కారులో వెళ్ళినట్లు సమాచారం.

ఆయన భార్యకు అనారోగ్యం కారణంగా నవీన్ సెలవు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. కానీ ఉన్నతాధికారులు సెలవు ఇవ్వలేదు. అయినా నవీన్ ఊరికి వచ్చి, భార్యకు శస్త్ర చికిత్స చేయించాడు. ఆ తరువాత హైదరాబాద్ నుంచి తిరిగి వస్తూ, డ్యూటీకి వెళ్లకుండా శ్రీశైలం వైపు వెళ్ళాడు. శ్రీశైలం డ్యాం దగ్గర నుంచి నవీన్ తన బంధువుకు ఫోన్ చేసి.. "నా కోసం వెతకవద్దు. పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోండి' అని చెప్పాడు. ఆ తరువాత డ్యాం దగ్గర కారులో పురుగుల మందు సీసా, మొబైల్ ఫోన్ వదిలి వెళ్ళిపోయాడు.

నవీన్ కనిపించకుండా పోవడంతో, ఆయన బంధువులు ఈగలపెంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని, నవీన్ కోసం వెతుకుతున్నారు. ఈ ఘటన గిరిపురం గ్రామంలో విషాదాన్ని నింపింది. సెలవు దొరక్కపోవడంతో, మనస్తాపానికి గురై ఉంటాడని భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, గాలింపు చర్యలు చేపట్టారు. నవీన్ ఏమయ్యాడు? అతడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఈ సంఘటన ఆర్మీలో పనిచేసే ఉద్యోగుల ఒత్తిడి గురించి చర్చకు దారితీసింది. విధుల్లో ఎదురయ్యే మానసిక ఒత్తిడిపై దృష్టి పెట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# భారీగా తగ్గిన సన్న బియ్యం ధరలు..

తెలంగాణ: సన్నబియ్యం ధరలు భారీగా తగ్గాయి. సన్నవడ్లకు రేవంత్ సర్కార్ బోనస్ ప్రకటించటం, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ, మూడు నెలలకు ఒకేసారి రేషన్ ఇవ్వంట కారణంగా ప్రస్తుతం మార్కెట్‌లో సన్నబియ్యం ధరలు తగ్గాయి. గతంలో రూ. 5 వేలకు పైగా ఉన్న క్వింటా ధరలు.. ప్రస్తుతం రూ. 4 వేలకు పడిపోయాయి. దీంతో మధ్యతరగతి ప్రజలకు ఆనందం వ్యక్తం చేస్తుండగా.. వ్యాపారులు గిరాకీ లేక ఆవేదన చెందుతున్నారు.

తెలంగాణలో సన్న బియ్యం ధరలు భారీగా తగ్గాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రేట్లు అమాతం దిగి వచ్చాయి. గతంలో క్వింటా రూ. 5-6 వేల మధ్య పలికిన ధరలు, ప్రస్తుతం భారీగా తగ్గాయి. క్వింటా సన్నబియ్యం రూ.4- 4,500 వేల మధ్య దొరుకుతున్నాయి. సన్న వడ్లకు సర్కార్ బోనస్ ప్రకటించటం, రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం, మూడు నెలల రేషన్ కింద సన్న బియ్యం ఒకేసారి పంపిణీ చేయడంతో మార్కెట్‌లో బియ్యం ధరలు గణనీయంగా తగ్గాయి.

రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ సన్న వడ్లపై రూ.500 బోనస్ ప్రకటించడంతో సన్న వడ్ల సాగు విస్తీర్ణం దాదాపు రెట్టింపు అయింది. దీంతో ధాన్యం దిగుబడి భారీగా పెరిగి, సప్లై కూడా పెరిగింది. ఇది ధరలపై ప్రభావం చూపింది. రాష్ట్రవ్యాప్తంగా 2.60 కోట్ల మంది రేషన్ లబ్ధిదారులకు 17,349 రేషన్ షాపుల ద్వారా గత నెలలో మూడు నెలలకు సంబంధించి 4.73 లక్షల టన్నుల సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ భారీ పంపిణీ కారణంగా బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం డిమాండ్ గణనీయంగా తగ్గింది.

దానికి తోడు తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల నుండి సన్న బియ్యం ఆర్డర్లు తగ్గడం కూడా ధరల పతనానికి మరో కారణమని వ్యాపారులు చెబుతున్నారు.కాగా, జూన్ నుంచి క్రమంగా బియ్యం ధఅలు తగ్గుతున్నాయి. జూలై మొదటి వారంలో మరింత పడిపోయాయి. గత ఏడాది క్వింటాల్ రూ.5,600 ఉన్న హెచ్ఎంటీ రకం బియ్యం ధర ఇప్పుడు రూ.4,600కు తగ్గింది. కర్నూల్ మసూరి రకం రూ.4,000కు చేరుకోగా, జై శ్రీరాం రకం రూ.5,800 నుంచి రూ.4,600కు పడిపోయింది. ఆర్ఎన్ఆర్, సాంబా రకాల ధరలు కూడా క్వింటాల్ రూ.1,000 వరకు తగ్గాయి.

తగ్గిన ధరలు మధ్యతరగతి వినియోగదారులకు ఎంతో ఊరట కలిగిస్తున్నాయి. రేషన్ కార్డులు లేని సుమారు 30 లక్షల కుటుంబాలకు, నెలకు 60 వేల టన్నుల బియ్యం అవసరం ఉండగా.. వారికి ఈ ధరల తగ్గుదల లాభదాయకంగా మారింది. అయితే, బహిరంగ మార్కెట్‌లోని బియ్యం వ్యాపారులకు గిరాకీ 20 శాతానికి పైగా పడిపోయింది. హైదరాబాద్ నగరంలోని రైస్ షాపుల్లో రోజువారీ కొనుగోళ్లు భారీగా తగ్గాయని, కొన్ని ప్రాంతాల్లో బోనీ కూడా లేదని వ్యాపారులు వాపోతున్నారు. గతంలో నెలకు 250 క్వింటాళ్ల బియ్యం అమ్మిన షాపులు ఇప్పుడు 100 క్వింటాళ్లు కూడా అమ్మలేని పరిస్థితి నెలకొందని రామంతపూర్‌కు చెందిన ఓ హోల్‌సేల్ వ్యాపారి ఆందోళన వ్యక్తం చేశారు.

# మహిళలకు అకౌంట్లోకి డబ్బులు..!



తెలంగాణ: మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లోకి వడ్డీ రాయితీ డబ్బులు జమ చేయనుంది. ఇందుకోసం రూ.344 కోట్లు విడుదల చేసింది.అంతేకాకుండా, మహిళా సంఘాల సభ్యులకు రుణ, ప్రమాద బీమా పథకాలను కూడా ప్రభుత్వం అమలు చేస్తోంది. రానున్న ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలోని మహిళలకు తెలంగాణ సర్కారు శుభవార్త వినిపించింది. మహిళా స్వయం సహాయక సంఘాలు ఖాతాలలో వడ్డీ రాయితీ డబ్బులు జమ చేస్తోంది. ఇందుకోసం రూ.344 కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. ఈ నిధులను జిల్లాల వారీగా బ్యాంకులకు విడుదల చేసింది. ఈ 344 కోట్ల రూపాయల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.300 కోట్లు, పట్టణాలలో ఉండే స్వయం సహాయక సంఘాల కోసం రూ.44 కోట్లు కేటాయించారు. వడ్డీ రాయితీ నిధులను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్త ద్వారా పంపిణీ చేస్తారు. అయితే ఈ వడ్డీ రాయితీ డబ్బులు మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లోకి జూలై 18లోపు జమ కానున్నట్లు తెలిసింది.

డబ్బులు జమయ్యే లోపే తెలంగాణ ప్రభుత్వం ప్రజాప్రతినిధుల ద్వారా మండలాలు, గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి పేరుతో కార్యక్రమాలు నిర్వహించి చెక్కులను పంపిణీ చేస్తోంది. జూలై 12 నుంచి ఈ కార్యక్రమాలు మొదలయ్యాయి. వడ్డీ రాయితీ డబ్బులకు సంబంధించిన చెక్కులను నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు పంపిణీ చేయనున్నారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం వడ్డీ రాయితీ చెక్కులతో పాటుగా, స్వయం సహాయక సంఘాలలోని మహిళల కోసం అమలు చేస్తున్న రుణ బీమా. ఇన్సూరెన్స్ బీమా చెక్కులు కూడా ఇందిరా మహిళాశక్తి కార్యక్రమంలో పంపిణీ చేస్తారు. రుణ బీమా కింద రుణం తీసుకున్న మహిళ చనిపోతే ఆ మహిళ తీసుకున్న రుణం మాఫీ చేస్తారు. అలాగే ప్రమాద బీమా సౌకర్యం ద్వారా స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉండే మహిళలు అనుకోకుండా ప్రమాదవశాత్తూ చనిపోతే.. వారి కుటుంబానికి రూ.10 లక్షలు అందిస్తారు.

వీటి ద్వారా తెలంగాణ మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారత కోసం కృషి చేయాలని తెలంగాణ సర్కారు భావిస్తోంది. అలాగే మహిళకు జీవనోపాధి కల్పిస్తుందని అధికారులు చెప్తున్నారు. ఇందుకోసం వచ్చే ఐదేళ్లలో మహిళా స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలను అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘాలలోని సభ్యులకు ప్రమాద బీమా పొడిగించారు. దీనివలన రాష్ట్రంలోని 63.86 లక్షల మంది మహిళలకు రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తుంది. దీని ద్వారా 29,680 మహిళలకు ఉపాధి లభిస్తోంది. సౌకర్యాన్ని కల్పించింది.

# రూ.60 లక్షల ప్యాకేజీతో జాక్‌పాట్ కొట్టిన కుర్రాడు

ఖమ్మం: జిల్లాకు చెందిన షేక్ సోహెల్ అనే 20 ఏళ్ల కుర్రాడు తన తెలివితేటలతో అద్భుతం సృష్టించాడు. జేఎన్‌టీయూలో బీటెక్ (ఏఐఎంఎల్) చదువుతున్న అతనికి ఓ సాఫ్ట్‌వేర్ సంస్థ ఏకంగా రూ. 2 లక్షల ఉపకారవేతనంతో పాటు రూ. 60 లక్షల వేతన ప్యాకేజీని ఆఫర్ చేసింది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, తల్లి ప్రోత్సాహంతో సోహెల్ ఈ ఘనత సాధించాడు. ఇంతకీ ఆఫర్ ఇచ్చిన కంపెనీ ఏంటి? సోహెల్ ఎలా సాధించాడు?

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ)లో బీటెక్ చివరి ఏడాది చదువుతోన్న విద్యార్థి జాక్ పాట్ కొట్టాడు. అతడికి రూ.60 లక్షల ప్యాకేజీతో అద్భుతమైన ఆఫర్ వచ్చింది. ఓ సాఫ్ట్‌వేర్ సంస్థ అతడికి నెలకు రూ.2 లక్షల ఉపకార వేతనంతో పాటు, అదనంగా రూ.60 లక్షల వేతన ప్యాకేజీని ఆఫర్ చేసింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ యువకుడు తన ప్రతిభతో ఈ ఘనత సాధించాడు. వివరాల్లోకి వెళ్తే.. ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ అండ్ ఫైనాన్షియల్ ట్రేడింగ్ కంపెనీ 'డీఈ షా' క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహించింది. ఒక్క ఉద్యోగం కోసం కంప్యూటర్ సైన్స్, ఏఐఎంఎల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగాల నుంచి దాదాపు 200 మంది విద్యార్థులు పోటీ పడ్డారు. అనేక పరీక్షల తరువాత, ఖమ్మంకి చెందిన విద్యార్థి షేక్ సోహెల్ ఫైనల్ ఇంటర్వ్యూలో విజేతగా నిలిచాడు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( ఐఐటీ)ల్లో చదివే విద్యార్థులకే కంపెనీలు అధిక ప్యాకేజీలు ఆఫర్లు చేస్తున్న సంగతి తెలిసిందే.

తనకు ఎంత పరిజ్ఞానం ఉందనే దానికంటే, సమస్యను పరిష్కరించిన విధానం డీఈ షా కంపెనీ ప్రతినిధులను ఆకట్టుకుందని సోహెల్ తెలిపాడు. 'ఇచ్చిన 30 నిమిషాల్లోనే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, అందరికన్నా ఎక్కువ మార్కులు తెచ్చుకున్నాను' అని సోహెల్ చెప్పాడు. ఉన్నత చదువులతో మంచి ఉద్యోగం సాధించాలనే తన కలకు రెక్కలు ఇచ్చి.. ఎగిరేలా స్ఫూర్తినిచ్చింది హైదరాబాదే అని సోహెల్ ఆనందం వ్యక్తం చేశాడు. ఖమ్మం జిల్లాకు చెందిన సోహెల్.. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న కుటుంబం నుంచి వచ్చాడు. ఆరేళ్ల క్రితం తన తండ్రి బడేమియా అనారోగ్యంతో చనిపోయాడని.. అప్పటి నుంచి తల్లి చాన్‌బాను అన్నీ తానై చూసుకుందని చెప్పాడు. తన విజయానికి ఆమె మద్దతు ఎంతో ఉందని సోహెల్ తెలిపాడు. సోహెల్ ప్రస్తుతం బీటెక్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) చివరి ఏడాది చదువుతున్నాడు. భారీ ప్యాకేజీతో ఉద్యోగం పొందిన సోహెల్‌కు జేఎన్టీయూ ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఐఐటీ బాంబే విద్యార్థులకు భారీ ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తుంటాయి.

కాగా, గతేడాది కూడా జేఎన్‌టీయూకు చెందిన విద్యార్థినికి డీఈ షా రూ.52 లక్షల ప్యాకేజీ ఆఫర్ చేసింది. గత ఫిబ్రవరిలో ఒక్క ఉద్యోగం కోసం డీఈ షా క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహించగా.. వంద మందికిపైగా హాజరయ్యారు. వీరిలో చల్లా సాయికృతి అనే అమ్మాయిని గోల్డెన్ ఆఫర్ వరించింది. మూడు రౌండ్ల అనంతరం సాయికృతిని ఎంపిక చేశారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ఆమె.. అక్క స్ఫూర్తితో సాఫ్ట్‌వేర్ రంగంలోకి వెళ్లాలని నిర్ణయించుకుంది.

# పాశమైలారంలో మరో అగ్ని ప్రమాదం..



సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని పారిశ్రామిక వాడలో మరోసారి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఎన్వీరో వేస్ట్ మేనేజ్ మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో ఇవాళ ఉదయం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భారీగా అగ్నికీలలు ఎగసిపడటంతో దట్టమైన పొగ ఆ ప్రాంతమంతా కమ్ముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో సమీప ఫైర్ స్టేషన్ల నుంచి అదనపు అగ్నిమాపక వాహనాలను కూడా రప్పించారు. ఈ పరిశ్రమలో వ్యర్థాల నిర్వహణ జరుగుతుంది. కాబట్టి, రసాయనాలు లేదా ఇతర మండే స్వభావం గల పదార్థాలు ఉండటం వల్ల మంటలు వేగంగా వ్యాప్తి చెంది ఉండవచ్చని ప్రాథమిక అంచనా. ప్రస్తుతం మంటలు భారీగా ఎగసిపడుతున్న దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. భారీ ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని ఫైర్ సిబ్బంది భావిస్తున్నారు.

ఇక పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జూన్ 30న భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. రియాక్టర్ పేలుడు ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూ విషాదాన్ని నింపింది. ఇప్పటి వరకు 44 మంది కార్మికులు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఉన్నారు. మరో 8 మంది మృతదేహాలు పూర్తిగా కాలిపోవడం వల్ల, మరికొన్ని శరీర భాగాలుగా లభించడంతో డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తిస్తున్నారు. పేలుడు ధాటికి కొందరు కార్మికులు 100 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదంలో 60 మందికి పైగా కార్మికులు గాయపడ్డారు. వారిలో పలువురు తీవ్రమైన కాలిన గాయాలతో నగరంలోని వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. కొందరి పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో 140 మందికి పైగా కార్మికులు ఉన్నట్లు సమాచారం. పరిశ్రమలో సరైన అగ్ని భద్రతా చర్యలు లేవని, భద్రతా నిబంధనలను ఉల్లంఘించారని నివేదికలు చెబుతున్నాయి. పాత మిషనరీలను ఉపయోగించడం కూడా ప్రమాదానికి ఆరోపణలు ఉన్నాయి. ఇలా సిగాచీ అగ్ని ప్రమాదం మరిచిపోకముందే తాజాగా మరో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.

# తెలంగాణను ఏపీలో కలిపే కుట్ర..

తెలంగాణను తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో కలిపే కుట్ర జరుగుతోందని కవి నందిని సిధారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు, ఆయనకు మద్దతు ఇచ్చే పత్రికలు, నాయకులు ఈ కుట్రలో భాగమని ఆయన ధ్వజమెత్తారు. మౌనంగా ఉంటే తెలంగాణ చిహ్నాలు మాయమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కలకు, రాజకీయానికి ప్రాంతం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు ఈ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ను తిరిగి ఆంధ్రప్రదేశ్‌గా మార్చే కుట్ర జరుగుతోందని.. ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని పత్రికలు, నాయకులు ఈ దిశగా పావులు కదుపుతున్నారని ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఒక పత్రిక రాసిన వ్యాసంలో బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తున్నట్లు రాతలు కనిపించినప్పటికీ.. లోపల తెలంగాణ అస్తిత్వాన్ని అస్థిరపరిచే రాతలు రాశారని.. 'ఇప్పుడిప్పుడే తెలంగాణ, ఆంధ్ర అనే భావన లేకుండా అందరూ సంతోషంగా ఉన్నారంటూ' ఆ వ్యాసంలో పేర్కొన్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ, ఆంధ్ర భావన లేకుండా సంతోషంగా ఉన్నది కేవలం సదరు వార్తా పత్రిక యజమాని, సీఎం రేవంత్ రెడ్డి, ఆయన గురువు చంద్రబాబు మాత్రమేనని నందిని సిధారెడ్డి విమర్శించారు. ప్రభుత్వం వచ్చిన కొత్తలో 'ఎందుకు మాట్లాడాలి?' అని మౌనంగా ఉంటే.. తెలంగాణ చిహ్నంలో కాకతీయ తోరణం మాయమైందని.. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ మాయమైందని.. అంతేకాకుండా భారతదేశ చిత్రపటంలో తెలంగాణనే తీసేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం అనంతరం నటి జయసుధ 'కలకు ప్రాంతం ఉండదు' అని వ్యాఖ్యానిం చడాన్ని కూడా నందిని సిధారెడ్డి ఖండించారు. కలకు ప్రాంతం ఉంటుందని.. రాజకీయానికి కూడా ప్రాంతం ఉంటుందని చెప్పారు. ఈ పరిణామాలు అనుకోకుండా జరుగుతున్నవి కావని.. చాలా పక్కా ఆలోచనలతో, కుట్రపూరితంగా చేస్తున్నవేనని సిద్ధారెడ్డి ఆరోపించారు.

# హౌసింగ్ బోర్డు ప్లాట్ల వేలానికి నోటిఫికేషన్ రిలీజ్..



రంగారెడ్డి: జిల్లాలో హౌసింగ్ బోర్డు ప్లాట్ల వేలానికి సిద్ధమైంది. కుర్మల్‌గూడ, బహదూర్‌పల్లి, తొర్రూరులలో 189 ప్లాట్లను ఆగస్టులో వేలం వేయనున్నారు. చందానగర్‌లో 3 కమర్షియల్ ప్లాట్లకు టెండర్లు పిలిచారు. కుర్మల్‌గూడలో గజం 20 వేలు, తొర్రూరులో 25 వేలు, బహదూర్‌పల్లిలో 27 వేలుగా ధర నిర్ణయించారు. ఇదిలా ఉండగా, నల్గొండలో ఇటీవల వేలం వేసిన ప్లాట్లు భారీగా అమ్ముడుపోయాయి. అధికారులు మాత్రం తక్కువ ధరకే ప్లాటు కొనుగోలు చేసే అవకావం ఉందని అంటున్నారు.

తెలంగాణలోని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్లాట్ల వేలానికి హౌసింగ్ బోర్డు నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. కుర్మల్‌గూడ, బహదూర్‌పల్లి, తొర్రూరులో ఉన్న 189 వివాదరహిత ప్లాట్లకు వేలం వేయాలని అధికారులు భావిస్తున్నారు. వచ్చే నెల అనగా ఆగస్టులో ఈ 189 ప్లాట్లకు వేలం వేసేందుకు హౌసింగ్ బోర్డు అధికారులు రెడీ అవుతున్నారు. వీటితో పాటుగా చందానగర్‌లో ఉన్న మరో 3 కమర్షియల్ ప్లాట్లను వేలం వేయాలని భావించిన అధికారులు.. వచ్చే నెలలో ప్లాట్ల వేలానికి టెండర్లను పిలిచింది.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉన్న 189 ప్లాట్ల వేలానికి నోటిషికేషన్ విడుదల చేసిన హౌసింగ్ బోర్డు అధికారులు.. వచ్చే నెల అనగా ఆగస్టు 4న కుర్మల్ గూడలో, 5వ తేదీన బహదూర్‌పల్లిలో.. ఆగస్టు 6న తొర్రూరులో వేలం వేయనున్నారు. ఆతర్వాత చందానగర్‌లో ఆగస్టు 20న ప్లాట్ల వేలం వేయనున్నట్లు హౌజింగ్ బోర్డు ఎండీ వెల్లడించిన నోటిఫికేషన్‌లో చెప్పుకొచ్చారు.

ఇక చందానగర్ ప్లాట్ల వేలానికి సంబంధించి ఒక్కో ప్లాట్ కు రూ.10 లక్షల డిపాజిట్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ ప్లాట్లకు సంబంధించి ఒక్క గజం ధరను రూ.40 వేలుగా ఖరారు చేశారు. అలానే కుర్మల్‌గూడలో గజం రూ.20 వేలు, తొర్రూరులో గజం రూ.25 వేలుగా అధికారులు ఖరారు చేశారు. బహదూర్‌పల్లిలో ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు రూ.3 లక్షలు కట్టాలని, ఈ ప్లాట్లకు సంబంధించి గజం రూ.27 వేలుగా నిర్ణయించామని ఎండీ తెలిపారు.

ఇదిలా ఉంటే ఐదు రోజుల క్రితం నల్గొండ - దేవరకొండ రహదారిపై ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీలోని హెచ్ఐజీ ,ఎంఐజీ ప్లాట్లను వేలం వేసిన సంగతి తెలిసిందే. ఇక గత మంగళవారం జరిగిన వేలం పాటలో.. ఊహించని రీతిలో ఈ ప్లాట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. మొత్తం 27 ప్లాట్ల వేలానికి నోటిఫికేషన్ జారీ చేయగా.. వాటిల్లో 21 ప్లాట్లు కొనుగోలుదారులను ఆకర్షించాయి. ఈ విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు ఏకంగా రూ.8.97 కోట్లు ఆదాయం సమకూరినట్లు తెలిసింది.. వేలంలో ప్రతి ప్లాటు దాని కనీస ధర కంటే అధిక ధరకే విక్రయించడం విశేషం.

# సరోజ మృతిపై తెలుగు ప్రముఖుల సంతాపం



తెలుగు, తమిళ, కన్నడ చిత్రాల్లో లెజెండరీ నటిగా గుర్తింపు పొందిన బి.సరోజా దేవి (87) సోమవారం బెంగళూరులో కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపై టాలీవుడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. "భూకైలాస్, పాండురంగ మహత్యం, శకుంతల, దాన వీర శూర కర్ణ" వంటి క్లాసిక్ చిత్రాల్లో ఎన్టీఆర్, ఏఎన్నార్‌తో కలిసి నటించిన ఆమె అన్ని భాషల్లోనూ లేడీ సూపర్‌స్టార్ హోదాను ఆస్వాదించారు. ఆమె మృతికి పవన్ కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించిన అలనాటి నటి బి.సరోజా దేవి సోమవారం కన్నుమూశారు. తెలుగులోనూ ఎన్టీఆర్, ఏఎన్నార్‌లతో ఎన్నో చిత్రాల్లో నటించి ఆమె ఆ కాలంలో సౌత్‌లో లేడీ సూపర్‌స్టార్ హోదాను అనుభవించారు. భారతీయ సినీ చరిత్రలో అత్యంత విజయవంతమైన హీరోయిన్లతో ఒకరిగా, ఆ కాలంలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకున్న నటిగా ప్రసిద్ధి చెందారు. మాతృభాష అయిన కన్నడ చిత్రం 'మహాకవి కాళిదాసు'తో తెరంగ్రేటం చేసినా తెలుగు, తమిళ భాషల్లోనే ఎక్కువ చిత్రాల్లో నటించడం విశేషం. ఇక తమిళంలో అయితే ఆనాటి హీరోలైన ఎంజీఆర్, శివాజీ గణేషన్, జెమినీ గణేషన్‌లతో వరుస చిత్రాలు చేశారు. ఆ కాలంలో హీరో ఎవరైనా హీరోయిన్ మాత్రం బి.సరోజనే అనేంతగా ఖ్యాతి గడించారు.

'పాండురంగ మహత్యం'తో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన ఆమె భూకైలాస్, పెళ్లి సందడి, పెళ్లి కానుక, సీతారామ కళ్యాణం, జగదేకవీరుని కథ, ఇంటికి దీపం ఇల్లాలే, మంచి చెడు, శ్రీకృష్ణార్జున యుద్ధం, దాగుడు మూతలు, ఆత్మ బలం, అమరశిల్పి జక్కన్న, ప్రమీలార్జునీయం, శకుంతల, రహస్యం, భాగ్యచక్రం, ఉమా చండీ గౌరీ శంకరుల కథ, పండంటి కాపురం, శ్రీరామాంజనేయ యుద్ధం, దాన వీర శూర కర్ణ, అల్లుడు దిద్దిన కాపురం.. తదితర చిత్రాల్లో నటించారు. తెలుగులో ఎన్టీఆర్–బి.సరోజ జోడీ హిట్ పెయిర్ ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయింది. పెళ్లయి, పిల్లలు పుట్టిన తర్వాత కూడా ఎన్నో చిత్రాల్లో నటించిన ఆమె భర్త మరణం తర్వాత సినిమాలకు పూర్తిగా దూరమైపోయారు. 87 ఏళ్ల వయసులో వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ సోమవారం బెంగళూరులో కన్నుమూశారు. దీంతో తెలుగు సినీ పరిశ్రమ ఆమెకు ఘనంగా నివాళు లర్పిస్తోంది.

ప్రముఖ నటి శ్రీమతి బి.సరోజాదేవి గారు కన్నుమూశారని తెలిసి బాధపడ్డాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. 1955 నుంచి దాదాపు మూడు దశాబ్దాల పాటు తెలుగు, కన్నడ, తమిళ భాషా చిత్రాల్లో నటించి చిత్రసీమపై తనదైన ముద్రను వేశారు. భూకైలాస్, పాండురంగ మహత్యం, సీతారామ కళ్యాణం, జగదేకవీరుని కథ, శకుంతల, దానవీర శూర కర్ణ, ఆత్మబలం లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను మెప్పించారు. శ్రీమతి బి.సరోజా దేవి గారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను

– పవన్ కళ్యాణ్





దక్షిణ భారత సినీ పరిశ్రమలో ఒకనాడు ధ్రువతారగా వెలుగొందిన ప్రముఖ నటీమణి "పద్మభూషణ్" బి. సరోజాదేవి గారు పరమపదం చారన్న వార్త అత్యంత బాధాకరం. అప్పట్లో తెలుగులో NTR గారితో, తమిళంలో MGR గారితో, కన్నడంలో రాజ్ కుమార్ గారితో ఏకకాలంలో హిట్ పెయిర్‌గా వెలుగొందిన ఘనత ఆమెది. మా తండ్రి NTR గారి కాంబినేషన్లో 20 సంవత్సరాల కాలంలో దాదాపు 20 చిత్రాలలో హీరోయిన్‌గా నటించారు. ఆయనతో శ్రీరాముడి ప్రక్కన సీతాదేవిగా, రావణాసురుడి ప్రక్కన మండోదరిగానూ నటించిన ప్రత్యేకత ఆమె సొంతం. శ్రీమతి బి. సరోజా దేవి మరణం భారతీయ చిత్ర పరిశ్రమకు, ముఖ్యంగా దక్షిణ భారత చిత్ర పరిశ్రమకు తీవ్ర విచారకరమైన పరిణామం. ఆమె వెండితెరపై మరియు నిజజీవితంలో చేసిన సేవలు రాబోయే తరాల తారలకు, చలనచిత్ర వర్గాల వారికి స్ఫూర్తినిస్తాయి. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను

– నందమూరి బాలకృష్ణ

# వినట్లేదెందుకు హరి హరా!!



చరిత్ర గురించి తెలుసుకోవాలనే ఆసక్తి అందరికీ ఉంటుంది. ఇప్పటి వరకూ భారతీయ చరిత్రను, సంస్కృతిని ప్రతిబింబించే అనేక చారిత్రక చిత్రాలు వచ్చాయి. రాజులు, యుద్ధాలు, వీరులు, పోరాటాలు, గత కాలపు సంఘటనలు, సామాజిక పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపించిన సినిమాలకు విశేషమైన ప్రేక్షకాదర దక్కింది. అందులో ఆంధ్రప్రదేశ్ ప్రాచీన చరిత్ర, తెలంగాణ సాయుధ పోరాటాలకు సంబంధించిన చిత్రాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు 'హరి హర వీరమల్లు' వంటి హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ మూవీ ఆడియన్స్ ను అలరించడానికి వస్తోంది.

**ఐదేళ్లుగా నిర్మాణ దశలో...**

పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కిన సినిమా 'హరి హర వీరమల్లు'. ఇది ఆయన కెరీర్ లోనే భారీ బడ్జెట్ మూవీ. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఏఎం రత్నం భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో 2020 జనవరిలో ఈ చిత్రం అధికారికంగా ప్రకటించబడింది. అదే ఏడాది సెప్టెంబర్ లో సెట్స్ మీదకు వెళ్లిన ఈ సినిమా.. కోవిడ్ పాండమిక్, పవన్ క్రియాశీలక రాజకీయాలు ఇతరత్రా కారణాలతో ఆలస్యమవుతూ వచ్చింది. మధ్యలో క్రిష్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంతో, నిర్మాత ఏఎం రత్నం కొడుకు జ్యోతి కృష్ణ దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. ఒక్క కథను రెండు భాగాలుగా రూపొందించాలని నిర్ణయించుకున్నారు. 'హరి హర వీరమల్లు: స్వోర్డ్ అండ్ స్పిరిట్' పేరుతో ఫస్ట్ పార్ట్ రిలీజ్ కానుంది.

'హరి హర వీరమల్లు' పార్ట్–1 సినిమా ఇప్పటికే అనేకసార్లు వాయిదా పడింది. బహుశా తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యధికసార్లు వాయిదా పడిన చిత్రం ఇదే అనుకుంటా. ఎన్నో వ్యవప్రయాసలు పడి ఎట్టకేలకు సినిమాని విడుదలకు సిద్ధం చేశారు. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ చేస్తున్నారు. తెలుగుతో పాటుగా తమిళం మలయాళం కన్నడ హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కు అభిమానుల నుంచి మంచి స్పందన లభించింది. ముందు పెద్దగా బజ్ లేదు కానీ.. ట్రైలర్ వచ్చిన తర్వాత హైప్ క్రియేట్ అయింది. అదే సమయంలో కొన్ని వివాదాలు కూడా చుట్టుముట్టాయి.

**చారిత్రక యోధుడిగా పవన్ కళ్యాణ్ ...**

'హరి హర వీరమల్లు' ఫస్ట్ గ్లింప్స్ లో పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ చూడని విధంగా ఒక చారిత్రక యోధుడి పాత్రలో కనిపించడంతో, ఈ సినిమా స్టోరీపై అనేక కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. 17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో ఒక పీరియడ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోందని వార్తలు వచ్చాయి. కోహినూర్ వజ్రం చుట్టూ కథ నడుస్తుందని, పవన్ ఒక రాబిన్ హుడ్ తరహా పాత్రలో కనిపించనున్నారని చెప్పుకున్నారు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ ని చూపించడంతో నిజమైన చరిత్ర ఆధారంగానే చిత్రీకరించారని అనుకున్నారు. అదే సమయంలో తెలంగాణ పోరాట వీరుడు పండుగ సాయన్న జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను తీశారనే టాక్ నడిచింది.

నిజాం పాలనలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రజా నాయకుడు పండుగ సాయన్న. ఈయన సుమారు 1860 – 1900 మధ్య కాలంలో జీవించి ఉండవచ్చని చరిత్రకారులు అంచనా వేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని నవాబ్‌పేట మండలం, మెరుగోనిపల్లె గ్రామం ఆయన జన్మస్థలం. ధనవంతులను, భూస్వాములను, నిరంకుశ నిజాం అధికారులను ఎదిరించి పేద ప్రజలకు దానధర్మాలు చేసి 'తెలంగాణ రాబిన్‌హుడ్' గా పేరుగాంచారు. ధనవంతుల ఇళ్లపై, గోదాములపై దాడులు చేసి.. ఆ ఆహార ధాన్యాలను ఆకలితో అలమటించే పేద ప్రజలకు పంచిపెట్టేవారు. ఆయన కథ ఆధారంగానే వీరమల్లు పాత్రని క్రియేట్ చేసారని టాక్ వచ్చింది.

**హరి హర రాయలు కథతో వీరమల్లు..**

'హరి హర వీరమల్లు' అనే టైటిల్ కారణంగా హరి హర రాయలు కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కిందనే వార్తలు వచ్చాయి. సంగమ వంశానికి చెందిన హరి హర రాయలు.. క్రీ.శ. 1336లో విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించారు. మొదటి హరిహర రాయలు కేవలం ఒక రాజ్య స్థాపకుడిగానే కాకుండా, దక్షిణ భారతదేశంలో హిందూ సంస్కృతి, ధర్మాన్ని రక్షించి, భవిష్యత్ తరాలకు గొప్ప వారసత్వాన్ని అందించిన ఒక విజనరీ పాలకుడిగా చరిత్రలో నిలిచిపోయారు. ఆయన కథని స్ఫూర్తిగా తీసుకునే వీరమల్లును తెరకెక్కిస్తున్నారని వార్తలు వచ్చాయి.

**వీరమల్లు వివాదాలు...**

'హరి హర వీరమల్లు' సినిమా తెలంగాణ బందూక్, తెలంగాణ పోరాట యోధుడు, ప్రజావీరుడు పండుగ సాయన్న జీవిత కథను పోలి ఉందని, చరిత్రను వక్రీకరిస్తున్నారని బీసీ సంఘాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఇది పండుగ సాయన్న సాయన్న స్టోరీ కాదని, విజయ నగరం సామ్రాజ్యం స్థాపించిన హరి హర రాయలు బుక్క రాయల కు సంబంధించిన కథ అని చెప్తున్నారని ఆరోపించారు. 1406–10 మధ్య కాలంలోనే హరి హర రాయలు శకం ముగిసిందని, కానీ ట్రైలర్ లో 1650 – 1707 మధ్య జీవించిన ఔరంగజేబుతో పవన్ కళ్యాణ్ యుద్ధం చేసినట్లు చూపించారని, 1591లో కులీ కుతుబ్ షాహీ కట్టించిన చార్మినార్ కనిపించిందని, ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. చరిత్రను వక్రీకరించి తీస్తున్న ఈ సినిమా విడుదలను అడ్డుకుంటామని హెచ్చరించారు. దీనిపై మేకర్స్ వివరణ ఇచ్చారు.

# రవితేజ చంపేస్తా అన్నాడు..



యువ దర్శకుడు సందీప్ రాజ్ తన రాబోయే ప్రాజెక్ట్‌లపై ఆసక్తికర విషయాలు వెల్లడించారు. 'కలర్ ఫోటో' తర్వాత రవితేజతో సినిమాకు ప్రయత్నించినా, అది కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం యాంకర్ సుమ కొడుకు రోషన్ కనకాలతో 'మౌగ్లీ' అనే సినిమాను తెరకెక్కిస్తున్నారు. రవితేజతో సినిమా ఆలస్యం కావడంతో, యూత్‌ఫుల్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సందీప్ తెలిపారు. టాలీవుడ్ లో యువ దర్శకుడిగా, రచయితగా, నటుడిగా మల్టీ టాలెంటెడ్ అనిపించుకున్నారు సందీప్ రాజ్. షార్ట్ ఫిల్మ్‌తో కెరీర్ ప్రారంభించిన ఆయన, 2020లో 'కలర్ ఫోటో' సినిమాతో డైరెక్టర్ గా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. డెబ్యూ మూవీతోనే నేషనల్ ఫిలిం అవార్డును గెలుచుకొని అందరి దృష్టిని ఆకర్షించారు. ఇప్పుడు తన నిర్మాణంలో '%రూ×=% – ఆల్ ఇండియా ర్యాంకర్స్' అనే వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ప్రమోషన్స్ లో భాగంగా తన అప్ కమింగ్ ప్రాజెక్ట్స్ పై మాట్లాడారు. 'కలర్ ఫోటో' లాంటి నేషనల్ అవార్డ్ ఫిలిం తీసిన తర్వాత కూడా సందీప్ రాజ్ కు దాదాపు ఐదేళ్ల గ్యాప్ వచ్చింది.

ప్రస్తుతం యాంకర్ సుమ కొడుకు రోషన్ కనకాలతో 'మౌగ్లీ' అనే మూవీని డైరెక్ట్ చేస్తున్నారు. రెండో సినిమా తెరకెక్కించడానికి ఇన్నేళ్ల గ్యాప్ తీసుకుపోవడం, అది కూడా ఒక యంగ్ హీరోతో చేయడంపై సందీప్ స్పందించారు. చాలామంది పెద్ద హీరోలకు కథలు చెప్పానని, కానీ అవన్నీ పెద్ద సినిమాలు కావడంతో బడ్జెట్లు సెట్ అవ్వలేదని తెలిపారు. రవితేజతో ఓ సినిమా కోసం దాదాపు మూడేళ్లపాటు ట్రావెల్ చేసానని దర్శకుడు చెప్పారు.

"నేను ఎవరి దగ్గరకు వెళ్లినా వాళ్లని మించిన కథను తీసుకొని వెళు_న్నాను. దాని వల్ల బడ్జెట్ సెట్ అవ్వడం లేదు. ఒక సినిమా కోసం హీరో రవితేజతో ట్రావెల్ చేశాను. అయితే ఈ ఏడాది కూడా ఆయన బిజీగా ఉన్నారు. 'అనవసరంగా నీ గోల్డెన్ టైం అంతా వేస్ట్ చేసుకుంటున్నావ్.. నాకు రెండు కమిట్మెంట్స్ ఉన్నాయి. అర్థం చేసుకో అబ్బాయ్' అని రవితేజ నాతో అన్నారు. అప్పటికే మూడేళ్లు అయింది. నేను ఇంకో కథ రాసుకోవడం స్టార్ట్ చేస్తాను అని చెప్పాను. ఎక్కువ టైం వేస్ట్ చేసుకోకుండా హ్యాపీగా చేసుకొని రమ్మన్నారు" అని సందీప్ రాజ్ తెలిపారు. అయితే తనకు చెప్పిన కథను ఎప్పటికైనా తనతోనే చేయాలని రవితేజ చెప్పారన్నారు. "నాకు చెప్పిన కథ ఇంకెవరితో అయినా తీస్తే చంపేస్తాను.. నాతోనే తీయాలి అని రవితేజ అన్నారు. అది మీకోసమే రాసిన స్టోరీ అని చెప్పాను. నాలుగేళు_గా తన మైండ్ లో ఉన్నదంతా తీసేసి, ఫ్రెష్ గా ఈసారి థియేట్రికల్ డెబ్యూ చేస్తున్నానని అనుకోని ఒక యూత్ ఫుల్ లవ్ స్టోరీ రాయాలని నిర్ణయించుకున్నా. ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో మొత్తం న్యూ సెటప్ లో చేద్దాం అని అనుకున్నా. ఈ ప్రాసెస్ లో ఉన్నప్పుడు రోషన్ కనకాల నటించిన 'బబుల్ గమ్' మూవీ రిలీజయింది. ఫస్ట్ సినిమాలోనే అంత కాన్ఫిడెంట్ గా చేసాడు. పర్ఫెక్ట్ గా ఉన్నాడనిపించింది. ఒక గంటలోనే మీటింగ్ అయిపోయింది. ఇద్దరం కలిసి చేద్దాం అనుకున్నాం. వెంటనే ప్రాజెక్ట్ సెట్ అయింది" అని సందీప్ రాజ్ చెప్పారు.

# ఏళ్లుగా కాపురం.. చివరికి విడాకులు



కలకాలం కలిసి ఉంటామని ఒక ఆడ, మగ కలిసి చేసుకునే ప్రమాణమే పెళ్లి. కానీ, గత కొంతకాలంగా పెళ్లి చేసుకుని విడాకులు తీసుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇక సెలబ్రిటీల పెళ్లిళ్లు ఎంత ఆసక్తిని పెంచుతున్నాయో.. వారి విడాకులు అంతకంటే ఎక్కువ చర్చకు దారితీస్తున్నాయి. ఎన్నో ఏళ్ల ప్రేమించుకుని, చివరికి పెళ్లి చేసుకున్నా.. ఎక్కువ రోజులు కలిసి ఉండలేక విడాకులు తీసుకుంటున్న వారి సంఖ్య భారీగా ఉంటోంది. ఇక మరికొన్ని స్టార్ కపుల్స్ అయితే.. ఎన్నో ఏళ్లు కలిసి కాపురం చేసి, చివరికి ఎవరి దారి వారు చూసుకుంటున్న ఘటనలూ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే గత కొంతకాలంగా విడాకులు తీసుకున్న సెలబ్రిటీ జంటలు ఏవి? అసలు ఈ స్టార్ కపుల్స్ విడిపోవడానికి కారణాలు ఏంటి? వివరాలు..











గత కొంతకాలంగా దేశంలో సెలబ్రిటీ విడాకుల ఘటనలు బాగా పెరుగుతున్నాయి. నూరేళ్లు కలిసి ఉంటామని పెళ్లిళ్లు చేసుకుంటున్నా.. కొన్ని రోజులు కూడా కలిసి ఉండటం లేదు. ప్రేమించుకుని, పెళ్లి చేసుకుని అంతా హ్యాపీగా ఉంది అనుకునే సమయంలో విడాకుల ప్రకటన చేయడం.. ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. పెళ్లిళ్ల సీజన్లో కొత్త జంటల ఫోటోలు ఎంత వైరల్ అవుతున్నాయో.. ఇప్పుడు విడాకుల వార్తలు కూడా అంతే ఫాస్ట్‌గా వచ్చేస్తున్నాయి. ఒకప్పుడు ఏడడుగుల బంధం అంటే ఏడు జన్మల బంధం అని భావించేవారు.. కానీ, ఇప్పుడు మాత్రం 7 ఏళ్లు కలిసి ఉంటే అదే గొప్ప అనేంతగా పెళ్లిళ్లు మారిపోతున్నాయి. సినిమా, స్పోర్ట్స్, బిజినెస్.. ఇలా ఏ రంగంలో చూసినా స్టార్ కపుల్స్ తమ పెళ్లి బంధానికి గుడ్‌బై చెప్పి.. విడాకుల అనౌన్స్‌మెంట్ చేసేస్తున్నారు. ఇక సెలబ్రిటీల పెళ్లిళ్లు అంటే.. కోట్లకు కోట్లు ఖర్చు పెట్టి చేసుకుని.. కొన్ని నెలలు, కొన్ని సంవత్సరాలకే.. 'మాకొద్దు బాబోయ్ ఈ దాంపత్య జీవితం' అంటూ.. విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కుతున్నారు.

సెలబ్రిటీల విడాకులకు అనేక కారణాలు ప్రభావితం చేస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుత తరం సెలబ్రిటీలు తమ వ్యక్తిగత జీవితానికి, స్వేచ్ఛకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వివాహ బంధంలో సర్దుకుపోవడం కంటే.. తమ సంతోషానికి ప్రాధాన్యత ఇవ్వడానికి వెనుకాడటం లేదు. సినిమా, క్రీడా, వ్యాపార రంగాల్లో ఉన్నవారికి కెరీర్ ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుంది. నిరంతరం ప్రయాణాలు, షూటింగ్ షెడ్యూల్స్, వ్యాపార లావాదేవీలు వంటివి వ్యక్తిగత సంబంధాలపై ప్రభావం చూపడం వల్ల భార్యాభర్తల మధ్య దూరం ఏర్పడుతోంది.

















సెలబ్రిటీల జీవితంపై మీడియా, సోషల్ మీడియా ఎప్పుడూ దృష్టి పెడతాయి. సెలబ్రిటీలకు సంబంధించిన ప్రతి చిన్న విషయాన్నీ భూతద్దంలో పెట్టి విశ్లేషిస్తారు. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితంలోకి అతిగా చొచ్చుకువెళ్లడం వారి బంధాలపై ఒత్తిడిని పెంచుతుంది. మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఉండటం వల్ల, బంధంలో ఇమడలేనప్పుడు విడిపోవడానికి వెనుకాడటం లేదు. విడాకుల పట్ల సమాజంలో గతంలో ఉన్న చిన్నచూపు ఇప్పుడు తగ్గుతోంది. విడాకులు తీసుకోవడం అంటే గతంలో పెద్ద తప్పుగా భావించేవారు. ఇది వ్యక్తిగత నిర్ణయంగా.. పరిస్థితుల ప్రభావంగా ప్రస్తుత సమాజం చూస్తోంది.

టీమిండియా క్రికెటర్ మహమ్మద్ షమీ, హసిన్ జహాన్ విడిపోయారు. 2018లో హసిన్ జహాన్.. షమీపై గృహహింస, వరకట్న వేధింపులు, వివాహేతర సంబంధం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. నాటి నుంచి షమీ, జహాన్ మధ్య విడాకులు, భరణం విషయంలో చట్టపరమైన పోరాటం కొనసాగుతోంది. జహాన్‌కు, వారి కుమార్తెకు నెలకు రూ.4 లక్షల భరణం చెల్లించాలని ఇటీవల కలకత్తా హైకోర్టు ఆదేశించింది. జహాన్‌కు రూ.1.5 లక్షలు, వారి కుమార్తె ఖర్చుల కోసం రూ.2.5 లక్షలు కేటాయించారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,